
## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం




2లో... శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం దృశ్యం


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 25, ఫిబ్రవరి, 2024 | 16 పేజీలు

# హామీలన్నీ నెరవేరుస్తాం...

### 400కోట్లతో ఇన్నోవేరా ప్రాజెక్టు



2 లో..

- మారుమూల ప్రాంతాలకు ముగ్గురు మంత్రుల రాక
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- 37కోట్లతో నక్కగూడెం ఎత్తిపోతల పథకం
- 400కోట్లతో ఇన్నోవేరా ప్రాజెక్టు
- మిర్చితోటలో కూలీలతో ముచ్చట...సమస్యలపై ఆరా...
- దొండపాడులో రోడ్లకు 20 కోట్లు మంజూరు
- చింతలపాలెం మండలంలో మంత్రులు భట్టి,ఉత్తమ్,కోమటిరెడ్డి వ్యాఖ్యలు

**చింతలపాలెం, పిబ్రవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ సరిహద్దు, మారుమూల ప్రాంతమైన చింతలపాలెం మండలానికి ఒకరు... కాదు ఇద్దరు కాదు ముచ్చటగా ముగ్గురు రాష్ట్ర మంత్రులు రాకతో ప్రజలు మురిసిపోయారు... రాష్ట్రంలో కీలక శాఖలలో ఉన్న మంత్రులు మారుమూల గ్రామాలైన మా వద్దకు రావటం పట్ల ప్రజలు ఆనందంతో తబ్బిబ్బయ్యారు. ముగ్గురు మంత్రులలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు చింతలపాలెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. మండలంలోని దొండపాడు శివారులో 400కోట్లతో చేపడుతున్న ఇన్నోవేరా ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు.



2 లో..

## ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఈ నెల 28 నుండి జిల్లాలో ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మేరకు ఛీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు, పేపర్ కస్టోడియన్స్, ఇన్విజిలేటర్‌లు, ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించారు. శనివారం జిల్లాలోని ఆయా పరీక్ష కేంద్రాల పరిధిలో పోలీసు స్టేషన్‌లకు ప్రశ్నాపత్రాల బండిల్స్ చేరాయి. ఏ,బీ సెట్ల ప్రశ్నాపత్రాల బండిల్స్ పోలీసు స్టేషన్‌లలో భద్రపరిచారు. నేడు మరో సెట్ ప్రశ్నాపత్రం బండిల్స్ పోలీసు స్టేషన్‌లకు చేరనున్నాయి.

- జిల్లాలో 32 పరీక్షా కేంద్రాలు
- పోలీసు స్టేషన్‌లకు చేరిన ప్రశ్నాపత్రాల బండిల్స్
- ఛీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌ల నియామకం



8 వ పేజీ లో..

## కేసులు పెండింగ్ ఉంచకుండా సామాన్యులకు సత్వర న్యాయం చేయాలి

- కోర్టును ఆశ్రయించిన మహిళలకు త్వరితగతిన కేసులు పరిష్కరించాలి
- కేసులను పరిష్కరించేందుకే అదనపు కోర్టులు మంజూరు
- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే

**కోదాడ రూరల్, ప్రభాతవార్త:** కేసులు పెండింగ్‌లో ఉంచకుండా సామాన్యులకు సత్వర న్యాయం జరిగే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే అన్నారు. శనివారం కోదాడ కోర్టులో సబ్ కోర్టు అదనపు జూనియన్ సివిల్ జడ్జీల కోర్టుల ప్రారంభోత్సవంతోపాటు కోదాడ కోర్టు భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

## హాలియాలో చిరు సినిమా షూటింగ్ సందడి



16లో...

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 24:** యువీ క్రియేషన్స్ సమర్పించిన వశిష్ట దర్శకరత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటించిన విశ్వంభర సినిమా షూటింగ్ శనివారం హాలియాలోని వజ్రతేజ రైస్ ఇండస్ట్రిలో నిర్వహించారు. రైస్ మిల్‌లో హామాలీలు ధాన్యం దిగుమతి చేసే సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు.

# హామీలన్నీ నెరవేరుస్తాం...







(మొదటి పేజీ తరువాయి..)

దీంతో పాటు నక్కగూడెం ఎత్తిపోతల పథకంలో 37 కోట్లతో చేపట్టే పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈపథకం పూర్తియితే కిష్టాపురం, చింతిర్యాల, నక్కగూడెం గ్రామాల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. చింతిర్యాల మేజర్ పరిధిలోని చివరి భూములైన 3200 ఎకరాలకు సాగు నీరందించటమే లక్ష్యంగా ఈపథకాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈప్రాంతలో ఎక్కువగా గిరిజన రైతులే ఉన్నారని వారి కలలను నెరవేర్చేందుకే నక్కగూడెం పథకానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులైన సుదూర ప్రాంతాలకు వచ్చి సుడిగాలి పర్యటన చేశారు. మార్గమధ్యలో మిర్చి తోటలోకి వెళ్లి కూలీలను పరామర్శించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి అభ్యర్థనలను సావదానంగా విన్నారు. వాటని పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ప్రలజ దీవెనతో ప్రభుత్వం ఏర్పాటు చేసి వందరోజులు కూడా కాలేదన్నారు. అయినా ఆరు గ్యారంటీలలో ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తున్నామని, మరో రెండు పథకాలు ఈనెల 27న ప్రియాంకగాంధీ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేరుస్తామని తద్వారా ప్రజల దీవెన పొందుతామని రాష్ట్ర మంత్రులు పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు క్షమించరానివని, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రాష్ట్ర ప్రజలకు తీరని కళంకం తెచ్చిపెట్టారన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎందెందు వెతికినా అందందు తప్పులు కుప్పలుగా దొరుకుతున్నాయని ఎద్దేవా చేశారు. దొండపాడులో జరిగిన సభలో అక్కడి రోడ్ల నిర్మాణానికి 20 కోట్లు మంజూరు చేస్తున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. ముగ్గురు మంత్రులు ఒకేసారి రావడంతో హుజుర్‌నగర్ నియెజకవర్గంలోని పార్టీ నాయకుల్లో,కార్యకర్తల్లో జోష్ నింపినట్లయ్యింది.

## ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లాలో 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 16,602 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ మేరకు హాల్ టిక్కెట్లు కూడా ఇంటర్‌మీడియట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బందులు జరగకుండా విద్యుత్, సాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 16,602 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 16,633 మంది ద్వితీయ సంవత్సరంలో 6722 మంది ఒకేషనల్ కోర్సుల్లో మొదటి సంవత్సరంలో 1,652 మంది, ద్వితీయ సంవత్సరంలో 1,595 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్ నేతృత్వంలో హైపవర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఎస్పీ, డీఐఈవో, సీనియర్ ప్రిన్సిపల్స్, సీనియర్ లెక్చరర్‌లు, ఈ కమిటీలో ఉన్నారు. పరీక్షా కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయనున్నారు. వీరితో పాటు సిట్టింగ్ స్క్వాడ్‌లు కూడా పరీక్షా కేంద్రంలోనే ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరగనుంది. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. ఉదయం 8 గంటల నుండే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నారు. రవాణా పరంగా ఇబ్బంది కలుగకుండా ఆర్టీసీ బస్సు సౌకర్యాలను కూడా కల్పిస్తున్నారు. ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలో 850 మంది ఇన్విజిలేటర్‌లను నియమించారు. ఎలాంటి మాస్ కాపియింగ్‌కు ఆస్కారం లేకుండా అధికారులు పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేటు కళాశాలల్లో యాజమాన్యం హాల్ టిక్కెట్లు ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తే ఇంటర్‌నెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టిక్కెట్లపై ప్రిన్సిపల్ సంతకం లేకపోయినా పరీక్షకు హాజరయ్యేలా అవకాశం కల్పించారు. విద్యార్థులు పరీక్షలకు సిద్ధం అయ్యారు. అధికారులు పరీక్షలు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

### వార్త కథనానికి స్పందించిన

## డిప్యూటి డిఎం అండ్ హెచ్‌ఓ

**కుర్మేడులో మెడిసిన్ వ్యర్థాలు తిని గోవు మృతి చెందిన ఘటనపై విచారణకు ఆదేశం**

**లక్ష్మి గణపతి మెడికల్ స్టోర్ తనిఖి చేసిన విటినగర్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ వంశికృష్ణ**

**మెడికల్ షాపు నడుపుతూ ఆర్‌ఎంపిగా చేయడంపై ఆరా**

**నోటీసులు జారీ చేస్తామని వెల్లడి**

**చింతపల్లి, 24ఫిబ్రవరి, ప్రభాతవార్త:**
చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డులోని లక్ష్మి గణపతి మెడికల్ జనరల్ స్టోర్ ఓనర్ నిర్లక్ష్యానికి గోవు మృతి చెందిన ఘటనపై వార్త దినపత్రికలో ప్రచురితమైన "మెడికల్ స్టోర్ యజమాని నిర్లక్ష్యంతో గోవు మృతి" అనే కథనానికి శనివారం డిప్యూటి డిఎం అండ్ హెచ్‌ఓ కృష్ణకుమారి స్పందించారు. తక్షణమే విచారణ చేయాలని విటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వంశి కృష్ణను ఆదేశించారు. డిప్యూటి డిఎం అండ్ హెచ్‌ఓ ఆదేశాల మేరకు శనివారం తనిఖాఇ చేశారు. కాలం చెల్లిన మందులు జన సంచారం లేనిచోట దగ్ధం చేయడం, పూడ్చి పెట్టడం చేయాలని, షాపుముందుకు ఎలా వేస్తారని మందలించారు. మెడికల్ షాపు 2028 వరకు పర్మిషన్ ఉన్నాయని వెల్లడించారు. ఆర్‌ఎంపిలు ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితమవ్వాలితప్ప ఇంజక్షన్‌లు, గ్లూకూజ్ తదిత ట్రీట్‌మెంట్‌కు పరిమిషన్ ఉండదని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మంచి నాణ్యత ప్రమాణాలతో తయారు చేయబడ్డ ఔషధాలను మాత్రమే అందుబాటులో ఉండేటా చూసుకోవాలన్నారు. తనిఖీల్లో భాగంగా కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నారా, బ్రాండ్ డ్రగ్స్ విక్రయిస్తున్నారా, రిజిస్టర్ మెయింటెనెన్స్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని క్షుణ్ణంగా తనిఖిలు నిర్వహించామని ,నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో వారి వెంట కుర్మేడు స్పెషల్ ఆఫీసర్ వెటర్నటీ డాక్టర్ జె .పాల్, సూపర్వైజర్ అమృత, ఎఎన్ఎం మారతమ్మ, వైద్య సిబ్బంది ఉన్నారు.




## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి న ర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వారి తిరుకళ్యాణం

**గోవింద నామస్మరణతో పులకించిన భక్త జనం**

**అశేషంగా తరలివచ్చిన భక్తులు**

**శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం**







**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**
మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగవైభవంగా వేదమంత్రోచ్ఛరణలమధ్య, మేళతాళాలతో భక్తజనుల గోవిందనామస్మరణలతో నిర్వహించారు. అర్చకులు స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోలు నిర్వహించారు అనంతరం ఒకొ ్కక్క కళ్యాణ ఘట్టాన్ని వర్ణిస్తూ శాస్త్రోక్తంగా తిరుకళ్యాణ ఉత్సవాన్ని జరిపించారు. అర్చకుల వర్ణన భక్తుల గోవింద నామస్మరణలతో గుట్ట అంతా ఆధ్యాత్మికత సంతరించుకుంది. కళ్యాణోత్సవానికి ప్రభుత్వం తరఫున స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పట్టు వస్త్రాలు మరియు ముత్యాల తలంబ్రాలను అందజేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి రాజేశ్వరీదేవి దంపతులు, అసిస్టెంట్ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి నాగిరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలలో జిల్లా నలుమూలలనుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా అశేషంగా భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు. కార్యక్రమాలలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఐతరాజు వెంకన్న, పసునూరి దయాకర్, దోసపాటి విష్ణు, రఘు, దార ఈశ్వరయ్య, ఇడుకుళ్ళ భిక్షమయ్య, ఆలయ సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:*



హాలియా మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన అక్షయ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వహీద్ అనారోగ్యంతో మృతి చెందడంతో పార్థివ దేహానికి శని వారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసంద ర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. ఆయన వెంట ఎంపీపీ సుమతిపురుషోత్తం, షేక్ మున్నా, షేక్ గౌస్, అబ్దుల్ హలీం, జలీల్, షరీఫ్, కుంటిగొర్ల పాపయ్యయాదవ్, కొట్టాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలిః సీఐ రాఘవరావు

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:*




విద్యార్థులు కష్టపడి చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని హాలియా సీఐ రాఘవరావు అన్నారు. హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన ఫేర్‌వెల్ డే సెలబ్రేషన్స్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల్లో వచ్చే ఫలితాల గురించి ఆలోచించకుండా కష్టపడి తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హాలియా ఎస్ఐ. సతీష్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:*



ఈనెల 25వ తేదీన నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు సపావట్ పాండునాయక్ పిలుపునిచ్చారు. శనివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలోని బంజారా సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు హాజరుకావాలని కోరారు.

## గుజ్జ హరిజనవాడ స్కూల్‌లో నో బ్యాగ్ డే వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** సంస్థానారాయణపురం మండలం గుజ్జ గ్రామంలోని హరిజన వాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా చిన్నారులను వ్యవసాయ క్షేత్రాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చొల్లేటి శ్రావణ్‌కుమార్ తీసుకెళ్లారు. అక్కడ రోజంతా క్షేత్ర పర్యటనలు చేస్తూ విద్యార్థులు ప్రత్యక్షంగా సమాచారం సేకరించారు. పలు అంశాలను విశ్లే శించారు. ఆటా పాటలతో రోజంతా ఆనందోత్స వాల మధ్య నిర్వహించు కున్నారు.



## తాళ్లసింగారం ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తాళ్లసింగారం ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఒక్క రోజు పాటు కలెక్టర్‌గా తులసి, డిఇఓగా ఆదిత్య, ఎంఇఓగా వర్షిత్, ఎంఎన్ఓగా అజిత్, కాంప్లెక్స్ హెచ్ఎంగా చంద్రశేఖర్, హెచ్‌ంగా వర్షిత్ సాయిలు వ్యవహరించారు. ఈ వేడుకలకు ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం రఘుప్రసాద్, హెచ్ఎం కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, స్థానిక మాజీ సర్పంచు సుర్వి నర్సింహా, ఎస్ఎంజీ మాజీ చైర్మన్ జంపాల కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ దొనకొండ యాదయ్య, మల్లయ్య, కవిత, దివ్య, అంబిక, రాశి, అలివేలు, సంగీత, కీర్తి, ప్రియాంక తదితరులున్నారు.

## 26న వ్యక్తిత్వ వికాసం-ప్రేరణ సదస్సు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



చౌటుప్పల్, నారాయణపురం, పోచపల్లి, రామన్నపేట మండలాల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసి, కెజీబివి, టిఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్ హాస్టల్స్‌లో గల విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 26న స్థానిక జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో వ్యక్తిత్వ వికాసం-ప్రేరణ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంఆర్‌సిలో ఈ ప్రేరణ సదస్సుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ యాదయ్య హాజరై పలు సలహాలు, సూచనలు చేశారు. సమిష్టి బాధ్యతగా వ్యవహరించి ప్రేరణ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రామన్నపేట ఎంఇఓతో పాటు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కెజిబివి ఎస్ఓలు, హాస్టల్ వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించు కున్నారు. రోజంతా విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులుగా, రాజకీయ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా విధులు నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎంగా ఎం.అశ్విత, విద్యాశాఖా మంత్రిగా ఎం.మేఘన, కలెక్టర్‌గా ఎం.దీక్షిత, జెడ్పీ చైర్మన్‌గా డి.ప్రణవి, ఎంపీగా జె.షారోన్; ఎమ్మెల్యేగా ఎస్.అభిలాష్, ఎమ్మెల్సీగా నవ్య, డిఇఓగా ఎం.అక్షయ, ఎంపిపిగా బి.మానస, ఎంఎన్ఓగా సిహెచ్.సోనిక, సర్పంచుగా బి.మానసలు వ్యవహరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లింగ బసవేశ్వర స్వామి ఉత్సవ కమిటీ ఎన్నిక

*బీబీనగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా సందిగారి బస్వయ్య, సభ్యులుగా ఆలేటి బలరాం, ఆల్వ గోపాల్‌రెడ్డి, వంటల శ్రీశైలం యాదవ్, నడికుడి వెంకటేశం, బుర్రి శివలింగం, సుజాత, జర్పుల రాంసింగ్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.



## ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా జక్కలి రాజు

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జక్కలి రాజు యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. మోడీ నాయకత్వంలోని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరోసారి మోడీ ప్రధాని అయ్యేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, గంగిడి మనోహర్‌రెడ్డి, దోనూరి వీరారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, సూరవల్లి శివాజీ, బచ్చనగోని దేవేందర్, లింగయ్య తదితరలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఫోటోరైటప్: గుర్రంపోడ్ 1

## బహుజన్ సమాజ్ పార్టీ గుర్రంపోడ్ మండల నూతన కమిటీ ఎంపిక



ముదిగొండ వెంకటేశ్వర్లు, బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు

**గుర్రంపోడు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** సాగర్ నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ గుర్రంపోడు మండల నూతన కమిటీని ఇన్‌స్పెక్షన్ బంగాళాలో సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బతుల ప్రసాద్ అధ్యక్షతన ఎన్న కున్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బహుజన సమాజ్ పార్టీని సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం గుర్రంపోడు మండల అధ్యక్షుడిగా పోలె శ్రీను, మండల కార్యదర్శిగా పాలడుగు శశిధర్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

## సాందీపనిలో స్వపరిపాలన దినోత్సవం

**కట్టంగూర్, ఫిబ్రవరి 24.ప్రభాతవార్త**



మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను మెమొంటోలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోగుల రాములుగౌడ్,ఉపాధ్యాయులు మాండ్ర సంపత్, గట్టిగొర్ల యాదగిరి, నిమ్మనగోటి వెంకట్‌ప్రసాద్, రేణుక,లావణ, ఆకాంక్ష, నాగమణి, మంగ, పద్మ, స్వప్న, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో మోటివేషన్, వ్యక్తిత్వ వికాసం కార్యక్రమం

*అనంతగిరి,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:*

కోదాడలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో మోటివేషనల్, వ్యక్తిత్వ వికాసం అను అంశంపై ఒకరోజు కార్యక్రమంను అమృత రామానుజం రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, ఎంబీఎ విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ ట్రస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెండితెర, బుల్లితెర నిర్మాత, దర్శకుడు, నటుడు, 14 నంది అవార్డులు గ్రహీత, వివిధ విశ్వవిద్యాలయాలలో గౌరవ బోధకుడు అయిన కొండిపర్తి ప్రదీఫ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు




ప్రణాళిక బద్దంగా కృషి చేయాలన్నారు. మన ఆలోచనలు సానుకూల ధృక్పధంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ కొండపల్ల శేషు ప్రసాద్, ట్రస్ట్ సభ్యులు మంత్రిప్రగడ శ్రీధర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సురేష కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రామం ఆఫీసర్ హెచ్.వెంకటేశ్వరరావు, కళాశాల టీపీఓ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*అనంతగిరి,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:*



మండలంలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నిర్వహణ సామరథ్యం పెంపొందించుటకు తోడ్పడటమే కాక భవిష్యత్తులో ఆయా విద్యార్థులకు మధుర స్మృతులుగా ఉంటాయని అన్నారు. అనంతరం జరిగిన సమీక్ష కార్యక్రమాలలో విద్యార్థులందరూ తమ అనుభవానలు పంచుకున్నారు. స్వపరిపాలన దినోత్సవంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వనం సత్యనారాయణ, కుమారి, జయ, ఎం.మంగమ్మ, శ్రీధర్, స్టాలిన్, బాలేమియా విజయలక్ష్మి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, పీఈటీ నరేష్, రమేష్, శ్రీనివాస్, రవి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో వ్యక్తిగత ఇష్టా రాజ్యాలు ఉండవు

-గ్రామ శాఖ మార్పులు ఇప్పట్లో లేవు

-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి

*మునగాల,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:*



మునగాల మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రేపాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల విషయంలో కొంతమంది కార్యకర్తలను ప్రోత్సహించి నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని మండల పార్టీ దృష్టికి రావడంతో పార్టీ క్యాడర్‌లో గందరగోళం జరుగుతుందని, ఇలఆంటి విషయలను మండల పార్టీ ఖండిస్తుందని, తమకు తెలవకుండా ఇష్టారాజ్యంగా గ్రామ శాఖలు ఎన్నుకుంటే తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే రేపాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా వరికెల రమేష్‌కి పూర్తి బాధ్యతలు మండల పార్టీ సూచించిందని, ఎవరైనా మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సాగర్ నీటితో చెరువులు నింపి త్రాగునీటి సమస్య తీర్చాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి వరగన సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు



**మునగాల,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** సాగర్ ఎడమ కాలువకు నీటిని వదిలి లిఫ్టుల క్రింద ఉన్న చెరువులను, కుంటలను నింపి రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కోదాడ పీఎసిఎస్ ఇంచార్జి చైర్మన్‌గా బుడిగం నరేష్

కోదాడ రూరల్,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:



కోదాడ పీఎస్ఎస్ ఇంచార్జి చైర్మన్‌గా బుడిగం నరేష్‌కు డిసిఓ పద్మ శనివారం నియామక పత్రం అందజేశారు. ఇటీవల చైర్మన్‌గా ఉన్న ఆవుల రామారావుపై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో చైర్మన్ పదవి ఖాళీ అయింది. పరిపాలన వ్యవహారాల నిమిత్తం తిరిగి కొత్త చైర్మన్ నియామకం అయ్యే వరకు వైస్ చైర్మన్ నరేష్‌కు ఇన్చార్జి చైర్మన్‌గా నియమించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కమతం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు తీవ్రగాయాలు

*మునగాల,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:*





రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలకు తీవ్ర గాయాలకు గురైన సంఘటన మండల కేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారి స్థానిక పెట్రోల్ బంకు సమీపంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల గ్రామానికి చెందిన షేక్ సైదా షాహిదా బేగం తమ ద్విచక్ర వాహనంపై కోదాడకు వెళ్తుండగా ఇదే క్రమంలో విజయవాడ వైపు వెళ్తున్న లారీ బైకును వెనుక నుండి ఢీ కొట్టిన ప్రమాదంలో భార్య భర్తలు తీవ్ర గాయాలకు గురయ్యారు. క్షతగాత్రులను ఖమ్మం హాస్పిటల్‌కు తరలించారు. బైక్‌ను ఢీ కొట్టిన లారీ బరకత్ గూడెం అండర్ పాస్ వద్ద లారీ ఆపి డ్రైవర్ పరారైనట్లు స్థానికులు తెలిపారు.

## పుస్తకాలు సమాజాన్ని పరిచయం చేస్తాయి

*కోదాడ రూరల్,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:*



పుస్తకాలు సమాజాన్ని పరిచయం చేస్తాయని కెఆర్ఆర్ కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ప్రముఖ కవి, రచయిత పెద్దిరెడ్డి గణేష్ రచించిన కవితా సంపుటి అశ్రుస్వరం పుస్తక పరిచయ కార్యక్రమలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, హనుమంతరావు, శ్రీనివాస్, సీల అవిలేను, ఏచెల్ శశి, సంద్రాల మల్లయ్య, నరసింహ రాజు, చెన్నకేశవులు, వెంపటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవాలి

**కోదాడ రూరల్,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** విద్యార్థులు శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం కోదాడ తేజ విద్యాలయలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలలో భాగంగా సైన్స్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మానవ వికాస వేదిక అధ్యక్షులు సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు చక్కటి సందేశం ఇస్తూ, శాస్త్రీయ దృక్పధం అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్ ఎలా నేర్చుకోవాలి, సైన్ ఉపయోగాలు వాటిని విద్యార్థులు తెలిపారు. అనంతరం పిల్లలు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మంత్రి ప్రగఢ వేణుగోపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రాపురంలో స్వయంపరిపాలన దినోత్సవం

**కట్టంగూర్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త;** మండలంలోని రామచంద్రాపురంలోని



ప్రాథమిక పాఠశాల యందు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా,అధికారులుగా చక్కగా వ్యవహరించి పలువురి ప్రశంసలను పొందారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్‌గా యం.మహర్షి, శాసనసభ్యునిగా ఎన్.ప్రణీత్, జిల్లా విద్యాశాఖాధికారిగా ఎ.పవన్, మండల తహశీల్దార్‌గా యన్.గృహత్, ఎంపిడిఓగా బి.మధుశ్రీ, మండల విద్యాధికారిగా బి.ఛత్రపతి, ప్రధానోపాధ్యాయునిగా యన్.యోగి, ఎస్ఎంసి చైర్మన్‌గా ఆర్.శివలు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థినివిద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నీలం సాయిలు, ప్రధానోపాధ్యాయులు కొండ శంకర్‌గౌడ్, ఉపాధ్యాయినిలు జూలకంటి జ్యోతి, గుండగాని వసంత తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

*డిండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన డిండిలోని ప్రాథమిక పాఠశాల యందు శనివారం స్థానిక స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను మెమోంటోలతో సన్మానించారు. విద్యార్థిని,విద్యార్థులు తమకు కేటాయించిన విధంగా ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నల్లగొండ వార్త

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలి




వరల్డ్ హిందూ లయన్స్ ఫౌండర్, బీజేపీ జాతీయ ఓబీసీ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్



రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీలు ప్రారంభం

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని, గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా స్నేహపూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని వరల్డ్ హిందూ లైన్స్ ఫౌండర్, బీజేపీ జాతీయ ఓబీసీ సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో కేలో తెలంగాణ వరల్డ్ హిందూ లైన్స్ ఆధ్వర్యంలో అట్టహాసంగా రాష్ట్ర స్థాయి జూనియర్, సబ్ జూనియర్ సెపక్ తక్రా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక వికాసానికి దోహదపడుతుందన్నారు. ఇలాంటి క్రీడా పోటీల ద్వారా ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించి సెపక్ తక్రాలో రాణించే విధంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రీడలతో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు దోహదపడతాయని అన్నారు. పోటీలకు రాష్ట్ర వ్యాపనతంగా పది జిల్లాల నుంచి క్రీడాకారులు 250కి పైగా సెపక్ తక్రా క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరుణాకర్‌రెడ్డి, ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ జితేందరనాథ్, ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ ఉపేంద్ర, మల్లేష్, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడోత్సవాల్లో పాల్గొన్న పాలిటెక్నిక్ విద్యార్థులు

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : హార్ట్‌ఫుల్‌నెస్ శ్రీరామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 22, 23వ తేదీల్లో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, నాగార్జునసాగర్ యువతకి క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ క్రీడోత్సవాల్లో కాలేజీ విద్యార్థులు వివిధ ఇండోర్, ఔట్‌డోర్ క్రీడల్లో పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, జావలిన్ త్రో, లాంగ్‌జంప్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారం మొదలైన వాటిలో ప్రతిభను కనబరుస్తూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. వాటితోపాటు ఆటు యోగ, ధ్యానం నేర్పించారు. గెలుపొందిన విజేతలకు పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్‌గా జెన్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ రఘురాం, గౌరవ అతిధిగా ప్రముఖ పాత్రికేయులు కేవీ మరియు కాలేజీ ప్రిన్సిపల్ ఐలయ్య విజేతలకి గుర్తింపు పత్రాలు మరియు జ్ఞాపికలు అందజేశారు. అలాగే వ్యాస రచన పోటీలలో పాల్గొన్న పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థి మరియు విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. హార్ట్‌ఫుల్ నెస్ మరియు శ్రీరామచంద్ర మిషన్ వారు నిర్వహిస్తున్న ఈ క్రీడోత్సవాల ముఖ్య ఉద్దేశం యువతలో నెలకొని ఉన్న స్తబ్ధత తొలగిస్తూ వారిలో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించడం, అంతరంగ మార్గదర్శకత్వం ద్వారా




వారిని నడిపించేలా ప్రోత్సహించడం స్వామి వివేకానంద కలలు కన్న ప్రపంచంవైపు యువతని ఐక్యతతో నడిచేలా మరియు వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందింప చేయడంలో ఇటువంటి క్రీడోత్సవాలు దోహదపడుతాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో హార్ట్‌ఫుల్ నెస్ జోనల్ కోఆర్డినేటర్ నరేందర్‌రెడ్డి, సెంటర్ కోఆర్డినేటర్ సత్యేంద్ర ప్రకాష్ మరియు అహల్య, చిరంజీవి, డేనియల్ రాజు, అవిన్, ప్రసన్న, సత్యనారాయణ, నరసింహారావు విశేషంగా కృషి చేశారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులోని ఆనందనగర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామికి పూర్ణాహుతి, కళ్యాణం, చక్ర తీర్థం, పవళింపు సేవలు పురోహితులు రఘునందనాచార్యులు, లక్ష్మీ నరసింహచార్యులు, శ్రీనివాసశర్మ, లక్ష్మణాచార్యులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ మారం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 20 నుండి 24 వరకు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. గత మూడు రోజుల నుండి వేద పారాయణ, మహానివేదనం, నవకలాభిషేకం, హోమం కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించారని కోరారు. అనంతరం భక్తులకు సుధాకర్‌రెడ్డి దంపతుల సౌజన్యంతో అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు ఎస్. శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షుడు తండు పిచ్చయ్య, మేరెడ్డి యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదా వాసుదేవు, కోశాధికారి ఎం. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ దిమ్మ ధ్వంసం

కేతేపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: నకిరేకల్ నియోజకవర్గంలోని కేతెపల్లి మండల చీకటిగూడెం గ్రామానికి చెందిన పూర్వం నుండి ఉన్నటువంటి టీడీపీ దేశం దిమ్మని ధ్వంసం చేసి దోజర్‌తో పక్కకునెట్టి నెంటి నిర్మాణం చేస్తున్న సంఘటన, ఈ విషయం తెలిసే మేం అక్కడి కెళ్లివాస్తవ పరిస్థితిని పరిశీలించాం గత 20 సంవత్సరం క్రితం ఈ జెండా దిమ్మను ప్రారంభించి జెండా ఎగురవేసిన దివంగత మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి చరిత్ర కలిగిన ఈ దిమ్మను మొత్తం పక్కకు తోసేసి ఆ స్థలాన్ని ఆక్రమించారు. కావున వెంటనే దీనికి కారకులైన యదావిధి స్థానంలో పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేని ఎడల చట్ట ప్రకారం చూసుకుంటాం ఈ విషయంపై గ్రామస్తులను విచారించగా దిమ్మను ఉన్న స్థలం నుండి పైభాగం వరకు పక్కకు తోసేసిన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈ చర్య పక్కన ఇల్లు నిర్మాణం చేసే బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ రోజు కేతెపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ వెంకటరెడ్డి, టీడీపీ అభిమానులు రాజయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి: అలుగుబెల్లి

కేతేపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతుల న్యాయమైన డిమాండ్‌ను కేంద్రం ఆమోదించాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి పత్రిక సమావేశంలో డిమాండ్ చేశారు. ఢిల్లీ సరిహద్దు ప్రాంతంలో గత 12 రోజులుగా దేశం నలుమూల నుండి వచ్చిన రైతులు వారి యొక్క డిమాండ్లను రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, రుణమాఫీ అమలు చేయాలని, స్వామినాథన్ కమిషన్



సిఫార్సులను అమలు చేయాలని యొక్క న్యాయమైన కోరికల కోసం పోరాటం చేస్తున్నారు. రైతుల డిమాండ్లను ఆమోదించి వార యొక్క న్యాయమైన పోరాటాన్ని ఆపే విధంగా కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. దేశం రైతుల పక్షాన పోరాటం చేస్తూ పోలీసులు నిలువరించే ప్రయత్నంలో అసువులు బాసిన శుభకరణ్ సింగ్ మృతి చెందడం ఎంతో బాధాకరం, ఇట్టి రైతుకు, ధర్నాలో పాల్గొన్న రైతు గుండెపోటుతో మరణించిన దర్శన్‌సింగ్‌కు రెండు కోట్ల ఎక్స్‌గ్రేషియా కేంద్రం ప్రకటించాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు.

# సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

చందులాల్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ఈనెల 25వ తేదిన సాగర్ హిల్ కాలనీలో జరిగే శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జయంతి జయప్రదం చేయాలని తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ చందులాల్ నాయక్ పిలుపునిచ్చారు. 25వ తేదిన ఆదివారం సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతికి ఆహ్వానం స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 1939 ఫిబ్రవరి 15వ తేదిన రమావత్ భీమా నాయక్ ధర్మీబాయి పుణ్య దంపతులకు జన్మించిన సేవాలాల్ తన 12 ఏటా అమ్మవారికి భక్తునిగా మారి అధ్యాత్మిక భక్తితో బంజారాలకు ఏకం చేసి దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితం రాయలసీమ కర్ణాటక తెలంగాణ ప్రాంతాల్లోనే తండాలుగా నివాసం ఏర్పరుచుకొని సుస్థిర జీవనం గడపాలని ఉద్బోధించిన గురు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఈ ఉత్సవాలకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న లంబాడి సోదరి సోదరీమణులు, గిరిజన ఉద్యోగ, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నర్సింహా మృతికి సిపిఐ(ఎం) నాయకుల నివాళి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఆరూరి లాలమ్మ మామయ్య, బిఆర్ఎస్ నాయకుడు ఆరూరి స్వామి తండ్రి ఆరూరి నర్సింహ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు శనివారం నర్సింహా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నర్సింహ్మ సిపిఐ(ఎం) సానుభూతి పరుడిగా చేసిన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో ఆపార్టీ మండల నాయకులు లడే రాములు, గ్రామశాఖ కార్యదర్శి లడే శ్రీను, పేర్వరం రాములు, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తాం





-ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం లక్ష్యం

-లిఫ్టుల పునరుద్ధరణతో రైతుల జీవితాల్లో వెలుగు

ప్రభాతవార్త, సూర్యాపేట:

రాష్ట్రంలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మేల్లచెర్వు మండలం నక్కగూడెంలో లిఫ్ట్ పునరుద్ధరణకు రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నక్కగూడెం లిఫ్ట్ పునరుద్ధరణ ద్వారా ఈ ప్రాంతంలో 3200 ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు. ఈ లిఫ్ట్ మరమ్మత్తులకు దాదాపు రూ.35 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అలాగే ఈ ప్రాంత రోడ్లలు చేపట్టుటకు మరో రూ.40 కోట్లు అందించనున్నట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన రోడ్లు, లిఫ్టులు గత పాలకుల మరమ్మత్తులు చేపట్టకపోవడం వలన ఈ ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారిందని, ఇకపై ఇందిరమ్మ పాలనలో అన్ని లిఫ్టులు, రోడ్లు చేపడతామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు వలన రైతులకు మేలు జరగలేదని, కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయ్యిందని తెలిపారు. ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇకపై రాష్ట్రంలోని మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని స్పష్టం చేశారు. అర్హులైన వారందరికీ ఆరు గ్యారంటీలు పక్కాగా అందిస్తామని, అలాగే రాష్ట్రంలో సంపద, వనరులు ప్రజలకే అందాలని, ప్రభుత్వం ఆదిశగా దృఢ సంకల్పంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చట్టం తెచ్చి గిరిజనులకు పోడు పట్టాలు అందించామని, అలాగే త్వరలో ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన లిఫ్టులు, రోడ్లు ఈ ప్రాంతంలో కనబడుతున్నాయని, 10 సంవత్సరాలు కొనసాగిన ప్రభుత్వం ప్రజలు, రైతులు ఎంతో నష్టపోయారని విమర్శించారు. కాళేశ్వరం సమస్యలు చెప్పలేన్నని ఉన్నాయని, ప్రజాధనం ఎంతో దుబారా జరిగిందని అన్నారు. ఈనెల 27న త్వరలో మరో రెండు పథకాలు సిఎం ప్రియాంక గాంధీ చేతుల మీదుగా రూ.500లకు గ్యాస్ సిలెండర్, పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచితంగా అందిస్తామని అన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమిటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన సేవలందించాలని గత ప్రభుత్వం ప్రజలకు మెప్పించి చేపట్టిన పనుల్లో కమిషన్లు కక్కుర్తి పడ్డారని పేర్కొన్నారు. లిఫ్ట్ ద్వారా ఈ ప్రాంత రైతాంగ సాగు గణనీయంగా పెరుగుతుందని, అలాగే త్వరలో రోడ్లను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. తదుపరి దొండపాడులో రూ.400కోట్లతో చేపట్టే ఇన్నోవేరా ఫ్యాక్టరీ నిర్మాణానికి సహర మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావ్, ఎస్పి రాహుల్ హెగ్డే, నీటి పారుదల చీఫ్ ఇంజనీర్ రమేష్, అదనపు కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డి, అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఆర్‌డిఓ జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ జ్యోతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా రథోత్సవం

.....జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం సరంపేట (రాంరెడ్డిపల్లి)లో జరిగిన శ్రీ స్తంభగిరి లక్ష్మి నరసింహస్వామి జాతరకు శనివారం మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జాతర నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. రాజగోపాల్‌రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.సరంపేట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి జి.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.కాగా శనివారం స్వామివారి రథోత్సవం కార్యక్రమాన్న వైభవంగా భక్తుల కోలాహలం,భజల మధ్య వైభవంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నరసింహాచాఇర, తాజా మాజి సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు,ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి ,షాదిముబారక్ చెక్కుల పంపిణి

...ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాలకు చెందిన 50మంది లబ్దిదారులకు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కళ్యాణ లక్ష్మి ,షాదిముబారక్ చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మి కింద రూ.100116తో పాటు తులం బంగారం త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆరు గ్యారెంటీలను విడతలవారిగా అన్నింటిని త్వరలో పూర్తి చేస్తామన్నారు.త్వరలో రూ.500 లకు గ్యాస్ ,200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, ఎమ్మార్వో శంషొద్దిన్, ఎంపిడివో సుజాత,డిటి హర్షద్, ఆర్ఐ యాదయ్య,డిసిసి ఉపాధ్యక్షులు దొంతం సంజీవరెడ్డి,ముచ్చర్ల యాదగిరి, కాయితి జితేందర్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్



యాదవ్,వెంకటయ్యగౌడ్,హరి నాయక్,లింగంపల్లి వెంకటయ్య, సలీమ్, జహంగీర్, శ్రీను, జంగయ్య,నర్సింహారెడ్డి,వెంకటయ్య, అంగిరేకుల గోవర్ధన్, జగదీష్, రవి,తీదేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివర్ల శంకర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, దాసరి మారయనయ, కొరివి యాదగిరి,మర్రు మీనారావు, కల్లు శ్రీను, రాములు, గునమోని కొండల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వివిధ గ్రామాల లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కైరళి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

..టిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు అంజి డిమాండ్



మునుగోడు,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:

పాఠశాల ఫీజు చెల్లించలేదని విద్యార్థులను పాశవికంగా తరగతి గదిలో బంధించిన మండలంలోని కైరళి ప్రైవేట్ పాఠశాల గుర్తింపును రద్దుచేయాలని టిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు నల్లగొండ అంజి డిమాండ్ చేశారు.శనివారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఊకొండి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ స్వామి తన ఇద్దరు పిల్లలను వైశ్యానందన్ యుకెజి,యశ్విక్ ఎల్‌కెజి ఇద్దరికిగాను 48వేల రూపాయల పాఠశాల ఫీజును చెల్లించినప్పటికీ ,బస్సుఫీజు చెల్లించలేదంటూ ఇద్దరిని తరగతి గదిలో సాయంత్రం 7 గంటల వరకు బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. సాయంత్రం పిల్లలు ఇంటికి రాకపోవడంతో తల్లి స్వాతి కంగారు పడి పాఠశాలకు వెళ్లి కరస్పాండెంట్ జోసెఫ్‌ను అడగగా, బస్సు పీజు చెల్లించనందుకు నిర్బంధించామని సమాధనం చెబుతూ మహిళ అని చూడకుండా దాడి చేయడం అమానుషమన్నారు. జిల్లా విద్యాధికారి పూర్తి విచారణ జరిపి కరస్పాండెంట్‌పై చర్యలు తీసుకోవాలని, పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అంజి కోరారు. లేనిఎడల టిఎస్‌యు విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందని గుర్తు చేశారు.

## బాల్య మిత్రుడికి అనారోగ్యం....
## ఆర్థిక సాయం చేసిన స్నేహితులు

రూ. 50వేలు ఆర్థికసాయం అందజేసిన స్నేహితులు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మానవతా విలువలు కనుమరుగువుతున్న నేటి తరంలో తమ చిన్ననాటి బాల్య మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్నాడని తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. చిట్యాల మండలంలోని వెంబావి గ్రామానికి చెందిన గునగంటి వెంకటేష్ ఇటీవల కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. శస్త్రచికిత్సకు సరిపోను డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న 1994 95 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులు, శనివారం తమ మిత్రుడిని తన నివాసంలో కలుసుకొని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మేమంతా మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తోటి బాల్యమిత్రులు అందరూ కలిసి జమచేసిన రూ. 50వేలు నగదు ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదర్యాన్ని చాటారు. తమ స్నేహితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గత 30సంవత్సరాల క్రితం ఉరుమడ్ల జెడ్పి ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న నన్ను గుర్తించుకొని, ఆపదలో ఆదుకొని, ఆర్థిక సహాయాన్ని అందించి, నా కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందుగుల వెంకటేష్, కుంభం శ్రీను, సాగర్ల నర్సింహ్మా, గురిజ లింగయ్య, ఉయ్యాల పాండు, సుజాత, కవిత, రూప తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనమోర్చా అధ్యక్షుడిగా నేనావత్ మల్లేష్ నాయక్

**దేవరకొండ,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులుగా మండలంలోని గిరిజా నగర్ తండాకు చెందిన నేనావత్ మల్లేష్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం నియామక పత్రం అందుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ అప్పగించిన ఈ బాధ్యతను మనసాక్షిగా నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధికి ,సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా ప్రకటనలో పేర్కొన్నారు.తమ నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ,జిల్లా,దేవరకొండ నియోజకవర్గ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా మల్లేష్ నాయక్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# పంట అధిక దిగుబడి పెంచుకోవాలి

## పంట అధిక దిగుబడి పెంచుకోవాలి .రైతులకు అవగాహన సదస్సు కిస్టల్ క్రాప్‌ప్రొటెక్షన్ ప్రైవేట్ లిమిటెడ్



దేవరకొండ,24ఫిబ్రవరి,ప్రభాతవార్త: ప్రస్తుతం యాసంగి సీజన్‌లో వరి పంటలకు అగ్గితెగులు, పాము పొడ,మెడ విరుపు, కుళ్లుడు తదితర తుగుళ్ల సోకి నివారణకాని పరిస్థితి నెలకొనడంతో రైతులు నష్టపోతున్నారని క్రిస్టల్ క్రాప్‌ప్రొటెక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ నల్లగొండ జిల్లా టెరిటరీ మేనేజర్ విజయ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని తాటికోల్ గ్రామంలో క్రిస్టల్ క్రిస్టల్ క్రాప్‌ప్రొటెక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టల్ క్రాప్‌ప్రొటెక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అందిస్తున్న తల్వార్ ,జింక్ సూపర్ బయో బ్లడ్,న్యూట్రోజెన్ ప్యాడి,నాణ్యతలో రారాజు అయిన అజోట్రిక్స్ మెంటార్ మందులు వాడి అధిక దిగుబడులు పెంచుకోవాలని వివరించారు. వరిపంట తెగుళ్లను నివారణ గురించి తెలిపారు. తెగుళ్లకు మందులను వాడటం వల్ల పర్యావరణానికి ఎలాంటి నష్ట ఉండదని పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న లోటుపాట్లను తెలుసుకుని చర్చించారు. జిల్లా వ్యాప్తంగా వివిద మండలాలలో కంపెనీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్‌లు,డాక్టర్లు చలమల విజయ్, దుబ్బ ప్రమోద్, నాగిళ్ల మనోజ్ కుమార్ , రైతు సమన్వయ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

# సందే దేవ సహాయం మృతి బాధాకరం రవీంద్రనాయక్

దేవరకొండ,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన సందే దేవ సహాయం మృతి బాధాకరం అని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ,దేవరకొండ మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో దేవసహాయం పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవసహాయం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయన వెంట జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల బాలయ్య, ఆరెకంటి రాములు, రమావత్ తులిసిరం, వాడిత్యబాలు, తదితరులు ఉన్నారు.

# మానవ జీవన ఉనికికి సైన్స్ పాత్ర కీలకం



నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త చరిత్ర గతిని మార్చిన ఆవిష్కరణలలో రసాయణ శాస్త్రం పాత్ర అనన్య సామాన్యం అని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం విశ్వవిద్యాలయ రసాయన శాస్త్రం మరియు ఎం ఎస్ ఎన్ ఫార్మసిటికల్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్క రోజు జాతీయ స్థాయి " రసాయన శాస్త్రంలో నవీన రీతులు సవాళ్ళు" అనే అంశంపై జాతీయ కాన్ఫరెన్స్‌కు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మానవాళి ఎదుర్కొన్న అనేక సవాళ్ళను నూతన ఆవిష్కరణలతో ఉనికిని జీవినాన్ని ఫలవంతం చేయడంలో సైన్స్ పాత్ర కీలకం అన్నారు. అనేక పారిశ్రామిక ఆరోగ్య సవాళ్ళను ఎదుర్కోవడంలో రసాయన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉందని, విశ్వవిద్యాలయాలు పరిశోధనల్లో ముందుండి మానవ మనుగడకు ప్రకృతి రక్షణకు ఉపయుక్తమైన కొత్త బాటలు వేయాలన్నారు. ఉస్మానియా విశ్రాంత ఆచార్యులు ఆచార్య విట్టల్ "డిఫెక్ట్ ఫైరోక్లోర్ స" అనే అంశంపై విద్యార్థులకు విశదంగా వివరించారు. కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన వక్తలు రసాయన శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, కోవిడ్ సమయంలో వివిధ ఫార్మా కంపెనీలతో జరిగిన ప్రయోగాలను ఫలితాలను వివరించారు. కార్యక్రమంలో డా॥రాజిరెడ్డి, ఆచార్య చంద్రశేఖర్, ఆచార్య వసంత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా॥ప్రేమ్ సాగర్, ఆ విభాగం అధిపతి డా॥రూప, ఆచార్య అన్నపూర్ణ, డా॥కళ్యాణి, డా॥జ్యోతి, డా॥ప్రశాంతి, డా॥దోమల రమేశ్, రవీందర్ రెడ్డి, అమరేందర్ , డా॥శంకరాచారి, డా॥శ్రీధర్, డా॥తిరుపతయ్య, అభిలాష, అనిత, భేవన, సఫియా తదితర విద్యార్థులు మరియు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త




నేషనల్ ఓరల్ పాథాలజీ దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి కామినేని దంత వైద్యశాల ఓరల్ పాథాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 24 వరకు ఉచిత ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. డా॥ శ్యాం ప్రసాద్ రెడ్డి హెచ్‌ఓడి, డా॥సంధ్య, డా॥దీప్తి, డా॥ఓషిన్,డా॥కీర్తిల ఆధ్వర్యంలో క్యాంపులను నిర్వహించారు.

# వార్షికోత్సవ పూజలలో పాల్గొనాలని ఆహ్వానం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మండలంలోని నైబాయి గ్రామంలో గల శ్రీ హనుమాన్ ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి హాజరయి ప్రత్యేక పూజలలో పాల్గొనాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను కలిసి ఆహ్వానించారు గ్రామ పెద్దలు మరయిఉ స్థానిక నాయకులు. కార్యక్రమంలో ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, యుగేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ రంగంలో ఉజ్వలమైన భవిష్యత్తు -ఐడిబిఐ రీజనల్ హెడ్ హసీం




నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త రాబోవు రోజుల్లో బ్యాంకులు మరియు వాటి యొక్క విస్తృతమైన సేవలను సామాన్య ప్రజలకు అందించడంలో మానవ వనరుల అవసరాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు వివరిస్తూ బ్యాంకింగ్ రంగంలో ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని ఐడిబిఐ రీజనల్ హెడ్ హసీం అన్నారు. శనివారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ చైర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి ఆయన పలువురు ప్రముఖ బ్యాంకింగ్ మరియు పారిశ్రామిక రంగం నుండి విచ్చేసిన వక్తలతో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. మారుతున్న కాలంలో ఎంపిక ప్రక్రియల్లో ధశలను విద్యార్థులకు వివరించారు. ఎవరెస్ట్ టెక్నాలజీస్ హైద్రాబాదు హెచ్ ఆర్ ప్రశాంత్ సాగి, చైర్మన్ ఆచార్య అలువాల రవి, డా॥ శ్రీదేవి, ఎస్‌బిఐ చైర్ సభ్యులు అచార్యులు బి.సరిత, అంజిరెడ్డి, డా॥మిర్యాల రమేశ్, కామర్స్ , ఎకనామిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరుగకుండా తక్షణ చర్యలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త గ్రామంలోని మూలమలుపు వద్ద వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో తగు చర్యలు చేపట్టాలని మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామస్థులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యను కలువగా ఆయన వెంటనే ఆర్ ఆండ్ బి అధికారులతో మాట్లాడి వారం రోజుల్లో చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శనివారం గ్రామం సమీపంలోని హెచ్‌పి పెట్రోల్ బంకు దగ్గర్లో ఉన్న మూలమలుపు వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని బత్తుల ఉషయ్యకు తెలుపగా ఆయన ఆర్‌ఆండ్ బి అధికారులు మరియు డిఈ సుధాకర్ రెడ్డితో కలిసి ప్రమాదాలు చోటుచేసుకుంటున్న స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు చేపడతామని వారంరోజులలో పనులు పూర్తి చేస్తామని అన్నారు. అడిగిన వెంటనే స్పందించి తమకు సహాయం చేసినందుకుగాను గ్రామస్థులు ఉషయ్యకు, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొడిగె స్వామి, మేడి వెంకన్న, వెల్లెంల నర్సిరెడ్డి, సోమనబోయిన లక్ష్మణ్, మహేశ్,యాదగిరి, పొట్టపంగి స్వామి, విశ్వనాధుల గణేష్, బింగి సాయిరాం, మేడి రామారావు, చిరుమర్తి రాగూర్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెల దొంగలను పట్టుకున్న పోలీసులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఇటీవలి తన గొర్రెలను దొంగిలించినట్టుగా పోలీసులకు ఫిర్యాదు చేసిన యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రేగట్టె భూపాల్ రెడ్డికి చెందిన 110 గొర్రెల దొంగిలించిన ఘటనను పోలీసులు ఛేదించారు. దొంగలను అరెస్టు చేసి రూ.11 లక్షల విలువ గల 110 గొర్రెలను రికవర్ చేసినట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు. నేరస్తులు దొంతుల పవన్ కళ్యాణ్ (24) ఎల్‌బినగర్ హైద్రాబాదు, సయ్యద్ అజీమ్ (26) మల్లాపూర్ బాలాపూర్‌కు చెందిన వారు రెండు డిసిఎంలలో దొంగిలించి హైద్రాబాదులోని షరఫ్ నగర్‌లో దాచి ఉంచారు. వారిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం జెఎఫ్‌సిఎమ్ (ఎక్సైజ్ ఆండ్ ప్రొహిబిషన్) కస్టడీకి తరలించామని తెలిపారు.

# యదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## పెరుగుతున్న అంచనాలతో అదనపు భారం..స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయం అందిస్తాం..పాత ప్రభుత్వం పద్దతులు, అలోచనలు మానుకోండి : డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కమల్లు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

యదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకరావాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కమల్లు అధికారులను అదేశించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి శనివారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో నిర్మాణంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన భట్టి మాట్లాడుతూ ఇప్పటికే రెండుసార్లు ప్రాజెక్టు అంచనా వ్యయాలు పెంచడంతో బడ్జెట్‌గా భారీగా పెరిగిందన ఫలితంగా రాష్ట్ర ఖజానాపై భారం పెరుగుతుందన్నారు. ప్రాజెక్టు పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం ఉంటుందని, ప్రాజెక్టు నిర్వహణలో స్కిల్డ్, అన్‌స్కిల్డ్ ఉద్యోగాల్లో స్థానికులనే నియమించాలన్నారు. త్వరితగతిన ప్రాజెక్టు పూర్తి చేసి రోడ్లు, రైల్వేవంటి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. సోలార్, హైడ్రో, విండ్ ఎనర్జీ వంటి గ్రీన్ ఎనర్జీ రంగాలు దూసుకొస్తున్న తరుణంలో అవి విస్తరించే లోపు థర్మల్ పనులు పూర్తి కావాలన్నారు. పాత ప్రభుత్వం అలోచనలు, అలవాట్లు పద్దతు మార్చుకోవాలని, పనుల్లో నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే సహించేది లేదన్నారు. సెప్టెంబర్లో 2 యూనిట్ల నుంచి 1600 మెగా వాట్లు మార్చి 2025 నాటికి మొత్తం ఐదు యూనిట్ల ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి తెస్తామని అధికారులు మంత్రికి వివరించారు. అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న జీరో పర్సెంట్ దూళి బయటకి రాదన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి తీసుకున్న రుణాలు వాటి వడ్డీ రేట్ల గురించి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. కమర్షియల్ బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీ రేటు ఉంటే దానిని తగ్గించాలని ఎంపిగా పనిచేసి సమయంలో తనకు అనుభవం ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు పనుల్లో జాప్యానికి కారణాలను మంత్రి ఉత్తమ్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు ఎన్ని క్వార్టర్స్ అందుబాటులో ఉన్నాయని, ప్రాజెక్టు వినియోగంలోకి వచ్చే సరికి ఎన్ని క్వార్టర్స్ నిర్మిస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి అధికారులను కోరారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ సిఎండి సయ్యద్‌అలీ రిజ్వీ, ట్రాన్స్‌కో డైరెక్టర్ అజయ్, పవర్‌ప్లాంట్ సిఈ సమ్మయ్య, నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన, జిల్లా ఎస్‌పి చందనాదీప్తి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి భట్టికి ఘన స్వాగతం

డిప్యూటి సిఎం భట్టి విక్రమర్కమల్లు, మంత్రులు ఉత్తమ్‌కమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అయన వెంట డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పగిడి రామలింగయ్య యాదవ్, మహిబూబ్‌అలీ, దేశిడి శేఖర్‌రెడ్డిలున్నారు.





# పోలీసు స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు



**నడిగూడెం, ఫిబ్రవరి24, ప్రభాతవార్త :**

ఈ నెల 28 నుండి ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శనివారం ఏ, బీ సెట్ల ప్రశ్నాపత్రాల బండిల్స్ నడిగూడెం పోలీసు స్టేషన్‌కు చేరాయి. మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ప్రశ్నాపత్రాల బండిల్స్‌ను స్వీకరించి పోలీసు స్టేషన్‌లో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ సూపరింటెండెంట్‌లు సోమయ్య, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు రాజు,రవి, లెక్చరర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# సింగారం గ్రామవాసి కుమారస్వామికి డాక్టరేట్



**మునుగోడు, 24ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామానికి చెందిన గుంటుక కుమారస్వామి హైద్రాబ్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంనుండి డాక్టరేట్ పట్టా పొందారు. లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ అసోసియేట్ ప్రొ. డా. యాదగిరి పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసి కళాశాలల గ్రంధాలయాలపై అధ్యయనం అనే అంశంపై పరిశోధన సిద్ధాంత గ్రంధం సమర్పించినందుకుగాను ఆయన డాక్టరేట్ అందుకున్నారు. ఫార్మసి గ్రంధాలయాలలో వివిద అంశాలలో అద్యాపకులకు విద్యార్థులకు అందుతున్న గ్రంధాలయ సేవలను పిహెచ్‌డి డాక్టోరల్ సిద్ధాంత గ్రంధం సమర్పించినందుకు విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలోని టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, గ్రంధపాలకులు రవికుమార్, డాక్టర్ దుర్గాప్రసాద్, భవనాఋషి, ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, అభినందనలు తెలియజేశారు.

# ఇంటర్ పరీక్ష పత్రాలను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచిన అధికారులు

**హుజూర్‌నగర్‌టౌన్ ఫి బ్రవరి 24 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షపత్రాలు శనివారం హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహణ అధికారులు భద్రపరిచారు. ఇంటర్‌బోర్డు అధికారుల ద్వారా హుజూర్‌నగర్ చేరుకున్న సెట్ ఏ, సెట్ బి, మరియు వోకేషనల్ ప్రశ్నపత్రాలను సంబంధిత పరీక్ష కేంద్రాల ఛీఫ్ సూపరిండెంట్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, పోలీస్ అధికారుల సమక్షంలో ప్రత్యేక భద్రతతో సీల్ వేసిన ట్రంక్ పెట్టెలను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు. హుజూర్‌నగర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రియదర్శినీ జూనియర్ కళాశాలలు పరీక్ష కేంద్రాలుగా రెండు ఉండగా ప్రతిరోజు పరీక్షల గంట ముందు సంబంధిత అధికారులు ఈ ప్రశ్నపత్రాలను కోడ్‌లవారీగా నిర్ణయించిన విధంగా ఉన్నవి పరీక్షల నిర్వహణ కోసం తీసుకువెళ్లడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో రూట్ ఆఫీసర్ మహేష్, ఛీఫ్ సూపరిండెంట్‌లు ప్రసాద్, బలభీమరావు, డివోలు గోపమణి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ప్రారంభమైన లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర

**పెన్‌పహాడ్, 24ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర శనివారం ఆలయ నిర్వాహకులు గ్రామ ప్రజలు, భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా గ్రామంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల విగ్రహాలను పుర వీధులగుండా భాజా బజంత్రీలతో భక్తి భావంతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ మోదుగల నర్సిరెడ్డి మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 29వ తేదీ వరకు జాతర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు ఈ జాతరలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్నిరకాల మౌళిక వసతులు కల్పించి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతర వద్ద తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డి పోటీలు ,మహిళా కోలాట పోటీలు, నెల్లూరు ,వైజాగ్‌కు చెందిన బృందాలచే డాన్స్‌బేబి డ్యాన్స్, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ,దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జాతర సందర్భంగా గ్రామంలో బంధుమిత్రుల రాకతో సందడిగా, పండుగ వాతావరణం నెలకొన్నది. జాతరకు విచ్చేసే భక్తులు తమ మొక్కులు చెల్లించుకోనున్నట్లు ఆలయం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జూలకంటి వెంకట్‌రెడ్డి, మాజి సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, కీర్తి వెంట్రావ్‌గౌడ్, రాజధశేఖర్‌రెడ్డి, బిజిగా గోపి, మడ్డి అంజిబాబు, శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.



# కేసులు పెండింగ్ ఉంచకుండా సామాన్యులకు సత్వర న్యాయం చేయాలి

## కోర్టును ఆశ్రయించిన మహిళలకు త్వరితగతిన కేసులు పరిష్కరించాలి
## కేసులను పరిష్కరించేందుకే అదనపు కోర్టులు మంజూరు
## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే




**కోదాడ రూరల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:**

కేసులు పెండింగ్‌లో ఉంచకుండా సామాన్యులకు సత్వర న్యాయం జరిగే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే అన్నారు. శనివారం కోదాడ కోర్టులో సబ్ కోర్టు అదనపు జూనియన్ సివిల్ జడ్జీల కోర్టుల ప్రారంభోత్సవంతోపాటు కోదాడ కోర్టు భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివాహ సంబంధాల వివాదాలతో న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించిన మహిళలను పదేపదే తిప్పకుండా సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పెండింగ్ కేసులు తగ్గించేందుకే అదనపు కోర్టులను మంజూరు చేస్తున్నామని చెప్పారు. న్యాయవాదులు వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకొని న్యాయవ్యవస్థకు వన్నె తేవాలన్నారు. ఈ సందర్భంగా నాలుగు దశాబబ్దాలుగా న్యాయవాద వృత్తిలో రాణిస్తున్న సుధాకర్ రెడ్డి, రాధాకృష్ణమూర్తిలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. జిల్లా జడ్జి రాంగోపాల్ అధ్యక్షతన



జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే, హైకోర్టు జడ్జీలు వినోద్ కుమార్, లక్ష్మణ్, విజయ సేనా రెడ్డి, పుల్లా కార్తీక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబతిని నాగార్జున, హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లా నాగేశ్వరరావు, కొల్లి సత్యనారాయణ, కోదాడ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, జాయింట్ సెక్రటరీ సీతారామరాజు, కోశాధికారి పాష, కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

# కోనల్లో నెలవై... గుండెల్లో కొలువై


ఉపవాచకం

2. మన జాతర – జన జాతర

(సమ్మక్క - సారక్కల మేడారం జాతర)


उपवाचक

सम्मक्का-सारक्का जातरा

भारतीय संस्कृति विश्व में विशेष स्थान रखती है। यहाँ सभी धर्मों, जातियों के लोग मिलजुलकर रहते हैं। इसका एक उदाहरण है- सम्मक्का-सारक्का जातरा। यह जातरा तेलंगाणा राज्य का एक प्रमुख जनजातीय मेला है। यह जयशंकर भूपालपल्ली जिले के सम्मक्का-सारक्का ताडवाई मंडल के मेडारम गाँव में धूम-धाम से मनाया जाता है।

यह वरंगल से लगभग 110 किलोमीटर दूर है। ताडवाई मंडल के घने जंगलों व पहाड़ों में स्थित मेडारम में इस ऐतिहासिक जातरा का आयोजन किया जाता है। विश्वास है कि समस्त जनजातीय लोगों की देवी सम्मक्का-सारक्का अत्यंत महिमावान है। विविध प्रांतों से लोग यहाँ पर आकर वन देवता के रूप में सम्मक्का-सारक्का की पूजा करते हैं। यह यहाँ की सबसे बड़ी जनजातीय जातरा है। यह जातरा पूरी तरह से जनजातीय रीति-रिवाजों के अनुसार आयोजित की जाती है। सन् 1996 में आंध्र प्रदेश (अविभक्त) राज्य सरकार ने इस जातरा को राज्य त्यौहार के रूप में गौरवान्वित किया।

12वीं शताब्दी में तत्कालीन करीमनगर जिले के जगित्याल प्रांत के पोलवासा के जनजातीय शासक मेडराजू की इकलौती पुत्री सम्मक्का का विवाह मेडारम के शासक पगिडिद्दा राजू के साथ हुआ। इस दंपति को सारलम्मा (सारक्का), नागुलम्मा और जंपन्ना नामक तीन संतान हुईं। राज्य विस्तार की आकांक्षा से काकतीय नरेश प्रथम प्रतापरुद्र ने पोलवासा पर आक्रमण किया था। उनके आक्रमण के कारण मेडराजू मेडारम से भागकर अज्ञात में रहने लगे। मेडारम के शासक कोया जाति के नरेश पगिडिद्दा राजू काकतीय सामंत के रूप में रहने लगे। किंतु अकाल के कारण वे काकतीय नरेश को कर देने में विफल हुए। काकतीय नरेश इस पर नाराज़ हो गए। अतः प्रथम प्रतापरुद्र ने अपने महामंत्री युगंधर के साथ माघ पूर्णिमा के दिन मेडारम पर आक्रमण कर दिया।

सांप्रदायिक ढंग से अस्त्र-शस्त्र धारण कर पगिडिद्दा राजू सम्मक्का, सारक्का, नागुलम्मा, जंपन्ना, गोविंदराजू अलग-अलग प्रांतों से गोरिल्ला युद्ध आरंभ कर वीरता

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మహాజాతర మేడారం రెండేళ్ళకోసారి వనదేవతలు సమ్మక్క, సారలమ్మ ఆగమనంతో అంబరాన్నంటే సంబురం. కనులారా వీక్షించేందుకు తండోపతండాలుగా తరలొచ్చే భక్తజనం. ఇలా దేశవ్యాప్తంగా బహుళ ప్రాచుర్యం పొందిన జాతర విశిష్టత గురించి మూడు భాషల్లో పాఠ్యాంశం ఉండటం గిరిజన పండుగలకు లభించిన అరుదైన గౌరవం. ఆరో తరగతి తెలుగు వాచకం (నవ వసంతం 1)లో అంతర్భాగమైన ఉప వాచకంలో మన జాతర జన జాతర, 9వ తరగతి హిందీ ఉపవాచకంలో సమ్మక్క సారక్క జాతర, 6వ తరగతి ఆంగ్ల వాచకంలో తెలంగాణ ది ప్రైడ్ ఆఫ్ దీ పీపుల్ పేరిట ప్రత్యేక పాఠాలు ముద్రించి ఉన్నాయి. వన దేవతల పాఠాలను బోదించే అవకాశం తమకు దక్కడంపై ఆయా భాషోపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠం విన్నాక చిన్నారులు ఎప్పుడెప్పుడు జాతరకు వెళ్తామా అని ఉవ్విళ్లూరుతుంటారు.

**పచ్చని అడవిలో ఇసుకవేస్తే
రాలనంత జనం...
కంకవనం తోడుగా కుంకుమ
భరిణెలో గద్దెలకు పయనం...
కోయపూజారులతో కొలువైన
చిలకలగుట్ట దేవగణం..
తడిబట్టల తానాలతో పూనకాల
ప్రభంజనం...
నిలువెత్తు బెల్లాలు తల్లులకు
మొక్కులుగా సమర్పణ
సంప్రదాయ వేషదారణాల
నృత్యాల సమ్మేళనం
రెండేళ్ళకొకసారి అంబరమంటే
సంబురం... మన మేడారం
కోరిన కోరికలు తీర్చే తెలంగాణ
రాష్ట్ర కొంగు బంగారం....**

అంటూ పిల్లల్లో ఉత్సాహాన్ని రేపేలా.... ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూసి జన జాతర మన జాతర సమ్మక్క సారక్కల మేడారం జాతర పాఠ్యాంశాన్ని తెలుగు, హిందీ, ఆంగ్ల వాచకాల్లో సరళమైన పదాలతో ఉన్న పాఠాలు సొంతంగా చదివించేలా రచించారు.

### జాతర జరిగే స్థలం....

జయశంకర్ జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామం దగ్గర దట్టమైన అడవి మధ్యలో చిలకలగుట్ట ఉన్నది రెండేళ్ళకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి (ఫిబ్రవరిలో) మొదలుకొని మూడు రోజుల పాటు జరిగే జాతరనే మేడారం సమ్మక్క సారక్క జాతర. పూర్తిగా గిరిజన సాంప్రదాయ రీతిలో జరిగే ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర చత్తీస్ఘడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

### ఎవరీ సమ్మక్క... సారక్క

గిరిజనులు దేవతామూర్తులుగా కొలిచే ఆరాధించే సమ్మక్క సారక్కల ఇద్దరు తల్లి కూతుర్లు, గిరిజన హక్కుల కోసం ఎందురు తిరిగి పోరాడిన వీర వనితలు. 12వ శతాబ్దం పొలవాస ప్రాంతాన్ని పాలించే గిరిజన దొర మేడరాజు ఒకరోజు వేటక వెళ్ళగా అడవిలో పులుల మధ్య ఆడుకుంటున్న చిన్న పిల్లను చూసి తనకు సంతానం లేకపోవడంతో దేవుడిచ్చిన వరంగా భావించి ఆపాపని తెచ్చుకొని సాదుకున్నాడు. ఆమెకు సమ్మక్క అని పేరు పెట్టారు. ఆమె చిన్నప్పటి నుంచి చెట్ల వైద్యం చేస్తూ తోటి గిరిజనులను కాపాడేది. ఆమెకు మహిహాలు ఉన్నాయని దేవతమూర్తి అని గిరిజనులు భావించేవారు. ఆమెకు పెండ్లీ వయసు రాగానే మేడరాజు మేనల్లుడు, కాకతీయ సామంత రాజుగా ఉండి మేడారంని పాలించే పగిడిద్దరాజుకు ఇచ్చి పెళ్ళి చేశారు. వీరికి నాగులమ్మ, సారలమ్మ, అనే ఇద్దరు బిడ్డలు జంపన్న అనే కొడుకు సంతానం. ఆమె భర్తతో కలిసి నాటి నుండి పరిపాలనలో మార్పు చేసి గిరిజనుల కోసం ఎన్నో సంస్కరణలు, ప్రవేశపెట్టి ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకొని ప్రజలు మధ్యే ఉండేది.

### కాకతీయులతో యుద్ధం అనివార్యం....

ఈ ప్రాంతంలో కరువు కాటకాలు రావడంతో ప్రజల నుండి నిర్బంధంగా కప్పం వసూలు చేయడం ఇష్టం లేక కాకతీయులకు కట్టాల్సిన కప్పం కట్టలేమని, స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకొని తిరుగుబాటు చేశారు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి సమ్మక్క కూడా యుద్ధరంగంలోకి దిగారు. వీరితో పాటు కొండాయి, గోవిందరాజు కూతుర్లు నాగులమ్మ, సారలమ్మ, కొడుకు జంపన్న విరోచితంగా పోరాడారు. కాకతీయుల సైన్యం ముందు పగిడిద్దరాజు సైన్యం నిలబడలేక అందరూ వీరమరణం పొందారు. చివరకు సమ్మక్క మాత్రమే మిగిలింది. విరోచితంగా పోరాడుతూ శత్రు సైన్యాలని ఎదుర్కొన్నది. కానీ ఆమెను దొంగచాటుగా ఓ సైనికుడు బల్లెంతో వీపులో పొడిచాడు. దీంతో తీవ్రంగా గాయపడిన సమ్మక్క గుర్రం మీద ఈశాన్య దిక్కున ఉన్న చిలుకల గుట్ట మీదకు పోయింది. ఎంత వెతికినా ఎవరికి కనిపించలేదు. ఆమె కోసం వెతుకుతున్న గిరిజనులకు ఓ నెమలినార చెట్టు, దాని కింద ఓపుట్ట, పుట్ట మీద ఓ కుంకుమ భరిణి కనిపించింది. ఆభరిణిలో పసుపు, కుంకుమ, చెట్ల మూలికలు కనిపించాయి. సమ్మక్క తల్లి దేవత రూపం పొందిందని గిరిజనులు నమ్మారు.

విజయగర్వంతో ఉన్న కాకతీయ రాజు ప్రతాపరుద్రుని కలలో కులదైవం ఏకవీరా దేవి కనిపించి సమ్మక్క మానవ రూపంలో వచ్చిన దేవత అని జాతర జరిపించాలని చెప్పిందట. వెంటనే పురోహితుడిని మేడారం పంపి జాతర ఏర్పాట్లకు ఆదేశించాడు. ఆ విధంగా గిరిజన పురోహితులు నియమనిష్టలతో జాతర కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

వందల సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ జాతర 1940 నుండి ఎక్కువ ప్రచారంలోకి వచ్చింది. 1996 నుండి ప్రభుత్వం ఈ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పండుగ మరింత శోభ సంతరించుకుంది.

### జాతర జరిగే విధానం....

జాతరకు ముందు ఒక కోయ యువకుడు చిలకలగుట్ట మీదికి పోయి పసుపు, కుంకుమున్న బరినను, వెదురుగడను అధికార లాంఛనాలతో తెచ్చి గద్దెలపై నిలపడంతో జాతర మొదలవుతుంది. సమ్మక్క గాయపడ్డ చోటును తల్లిగద్దె అని, సారలమ్మ వీరమరణం పొందిన చోటును పిల్లగద్దె అని పిలుస్తారు. ఈతంగాన్ని దేవతలను ఆహ్వానించడం అంటారు. భక్తులు గద్దెలను దర్శించుకుంటారు. ఈ జాతరలో బెల్లాన్ని బంగారం అంటారు. భక్తులు నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి చెల్లించుకుంటారు. ఒడి బియ్యం పోయుట, తల వెంట్రుకలు ఇవ్వడం, వెదురు తొట్టెలు కట్టడం, కోడెలు కట్టేయడం వంటి వాటిని సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఇలా మూడు రోజులు అనంతరం దేవతల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది. ఈ విషయాలతో పాటు పరిరక్షణ గురించి ఆయా పాఠ్యాంశాల్లో చక్కగా పొందుపరిచారు.

### విద్యార్థుల్లో తన్మయత్వం......

**డా. సాగర్ల సత్తయ్య,
తెలుగుభాషోపాధ్యాయుడు**



ప్రతి సంవత్సరం సమ్మక్క సారక్కల పాఠం చెబుతుంటా.. అసయమంలో తరగతి గదిలో ఒక విధమైన తన్మయ భావం కలుగుతుంది. ఈ అనుభూతిని మాటల్లో వర్ణించలేం...జాతర విశిష్టత గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. పాఠం బోధిస్తున్నప్పుడు విద్యార్థులు వారి సందేహాలు నివృత్తి చేసుకుంటారు. అన్నింటికన్నా ముఖ్యంగా పిల్లలు పర్యావరణ పరిరక్షణ గురించి అడిగి తెలుసుకోవడం నాకు సంతోషం కలిగించింది.

### జాతర కళ్లకు కట్టింది

**బోగ ఆనంది, 6వ తరగతి, చిన్నకాపర్తి**

జాతర అంటే ఏమిటనేది 6వ తరగతిలోని మనజాతర జన జాతర పాఠం కళ్లకు కట్టింది. మొదట్లో సాంకేతిక పరిజ్ఞానం లేదు. అర చేతిలో ప్రపంచం వచ్చాక కూడా మేడారం జాతరకు లభిస్తున్న ఆదరణ చూస్తుంటే నిజంగా అద్భుతమే పాఠం విన్నాక తోటి మిత్రులతో కలిసి వెళ్ళాం. పాఠ్యపుస్తకంలో ఉన్నట్లే అక్కడి వాతావరణం కనిపించింది.



## ఫర్టిలైజర్ దుకాణాల ఆకస్మిక తనిఖీ..

### రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు
### జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రావణ్
### జిల్లా అధికారి శ్రావణ్



**పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఫర్టిలైజర్ దుకాణాల యాజమాన్యములు రైతులకు ఇచ్చే ఎరువుల, విత్తనాలు విషయంలో రైతులను మోసం చేస్తే సంబందించిన దుకాణాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రావణ్ అన్నారు, శనివారం నాడు మండలంలోని అంగడిపేట, తిరుమలగిరి, రంగారెడ్డిగూడెం ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయశాఖ అధికారి పా ండు అద్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేయడంతో పాటు వారు నిర్వహించే రికార్డులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించి వారి అభివృద్ధికి తోడ్పాడలని అన్నారు, రైతులు విత్తనాలు కొనేటప్పుడు ప్యాకెట్తో పాటు రసీదు కూడా తీసుకోవాలని అన్నారు, ప్రతి షాపులో బమోట్రిక్ విధానం ద్వారానే ఎరువులను సరాపర చేయాలని అన్నారు, రైతులకు నాసిరకం ఎరువులు, విత్తనాలు విక్రయించి మోసం చేస్తే సంబందించిన దుకాణాలపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పాండు తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీరందక నెర్రబారుతూ ఎండిపోతున్న పంట పొలాలు

### ఆయకట్టుకు నీటి విడుదల లేక నెర్రలుబారుతున్న నేలలు, రైతుల అవస్థలు
### ఎండిపోతున్న పొలాలను పశువులు, గొ ర్రెలకు మేపుతున్న రైతులు
### మార్చి చివరి వరకు నీరు విడుదల చేయాలని రైతుల ఆందోళన



**హుజూర్‌నగర్‌టౌన్ ఫి బ్రవరి 24 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ నియోజకవర్గపరిధిలోని సాగర్ ఎడమ కాలువ పంటపొలాలకు నీరందక ఎండిపోయే పరిస్థితి ఉంది. ఈసారి వర్షాలు సరిగా కురవకపోవడం, కృష్ణా నదిలో నీటి నిల్వలు లేకపోవడంతో పంట పొలాలను సాగు చేసిన రైతులు తమపరిధిలోని చెరువులలో, బోర్లలో నీళ్ల ఇంకిపోయి పంట పొలాలు ఎండిపోతున్నా యని రైతులు లబోదిబో అంటున్నారు. వేల రూపాయలు వ్యవసాయానికి పెట్టుబడిగా పెట్టి వరి, మిర్చి వంటి పంటలను సాగుచేసిన వేలాది మంది రైతులు వరి పంట పొట్టదశలో ఉన్న సమయంలో సాగు నీరందక పొలాలు ఎండిపోతుంటే రైతులు దిక్కుతోచని స్థితిలో ఏంచేయాలో పాలుపోక తలలు పట్టుకుంటు న్నారు. ప్ర భుత్వం కృష్ణానది ద్వారా మార్చి చివరి వరకు నీటి విడుదల చేయకుంటే వందలాది మంది రైతులు తాము వేసిన పొలాలు ఎండిపోయి అప్పులపాలు కావడం ఖా యమని పేర్కొంటున్నారు. ఇప్పటికే చాలా చోట్ల నీరులేక పంట పొలాలను పశువులకు, గొర్రెలు, మేకలకు గడ్డిదాణాగా వాడుకుంటున్న పరిస్థితులు అక్కడక్కడ దర్శనమిస్తున్నాయి. హుజూర్‌నగర్ పట్టణంలోని బూరుగడ్డ, గోపాలపురం మేజర్ 7/6 కాలువ పరిధిలో సుమారు 10వేల ఎకరాలలో రైతులు వరి సాగు చేస్తుండగా సరిపడా సాగు నీరందక పంటపోలాలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. గత్యంతరం లేక రైతులు నీళ్ల లేక పొట్టదశలోని పంటపొలాలను రక్షించు కోలేక, వదులుకోలేక వారి పశువులకు, గొర్రెలకు మేపుకుంటున్నారని ఈ ప్రాంత రైతులు పేర్కొంటున్నారు. పభుత్వం వెంటనే స్పందించి సాగర్ ఆయకట్టుకు యు ద్ధ ప్రాతిపదికన నీరు విడుదల చేసి హుజూర్‌నగర్ నియోజకవర్గ రైతులను ఆదుకోవాలని రైతుసంఘాల నేతలు, రాజకీయ పార్టీలనాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# సత్య శీలుడు సంత్‌సేవాలల్ అందరికి అదర్శనీయుడు

**-పట్టణంలో గిరిజనులు ఆటపాటలతో భారీ ర్యాలీ..**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త





త్యాగశీలి, ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన గిరిజనుల అరాధ్య దైవం సంత్‌సేవాలాల్ అందరికి అదర్శ నీయుడని మిర్యాలగూడ ఎమ్మె ల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శనివారం సంత్‌సేవాలాల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాల మైదానం నుండి స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులోగల (సంత్‌సేవాలాల్ భవన్ మాజీ ఎమ్మెల్యే రాగ్యానాయక్ భవన్) వరకు సంస్కృతి, సాంప్రదాయాలకు అను గుణంగా అటపాటలతో నృత్యాలు చేస్తూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల తండాల నుండి గిరిజనులు తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. నిర్వహించిన మహాభగ్ బండారు కార్యక్రమంలో ఎమ్మెల్యే, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ డాక్టర్ రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ ఉత్తమ సమాజ స్థాపకుడు సంత్‌సేవాలాల్,సేవాలాల్ మార్గం అందరికి అచరణీయమని, అహింసం మార్గాన్ని సూచించిన శాంతి పరస్పర సహకారం కోసం కృషి చేశారన్నారు.మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ సంత్‌సేవాలాల్ అశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. కోయల్ రమేష్ మహారాజ్ మాట్లాడుతూ గిరిజనులంతా ఏకతాటిపై నడిచి సేవాలాల్ అశయాలను అచరణలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకా మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, ఎంపిపి నందిని రవితేజ, పిడి రాజ్‌కుమార్, తహ శీల్దార్ హరిబాబు, అర్ఐ సత్య నారాయణ, కౌన్సిలర్లు దేశిడి శేఖం రెడ్డి, రవినాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు డబ్బీకార్ మల్లేష్, రతన్‌సింగ్‌నాయక్,నాగునాయక్, సిద్దునాయక్, ఎంఇఓ బాలాజీనాయక్, రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, చిలుకూరి బాలు,రవినాయక్, నాగునాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, పొదిల శ్రీనివాస్, అర్జున్, లింగానాయక్,పరంగి రాము, తదితరులు పాల్గొన్నారు.




## 14 వరకు అభ్యంతరాల స్వీకరణ

నల్లగొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా ఈనెల 24న విడుదల అయినందున అభ్యంతరాలు ఉంటే మార్చి 14 వరకు సమర్పించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి హరిచందన దాసరి అన్నారు. శనివారం అమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితా ఈనెల 24న ప్రకటించి జిల్లా కలెక్టర్, అర్డీఓ కార్యాలయాలతో పాటు స్థానిక తహశీల్థార్ కార్యాలయాలతో పాటు గుర్తించిన 600 పోలింగ్ కేంద్రాల్లో అ జాబితాలను ప్రదర్శించినట్లు అమె తెలిపారు. జాబితాలో తప్పు ఓప్పులు ఉన్న, ఎలాంటి అభ్యంతరాలు ఉన్న నిర్ణిత సమయంలోగా అభ్యంతరాలు అయా కేంద్రాల్లో సమర్పించాలన్నారు. అర్హులుంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# సమాజానికి వారధిగా వార్షికోత్సవాలు పనిచేస్తాయి

తుర్కపల్లి,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:

సమాజానికి వారధిగా వార్షికోత్సవాలు పనిచేస్తాయని మండల ఎంఈఓ జంగిటి కృష్ణ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి సహకారంతో వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉన్న అంతర్గత కలలను బహిర్గతం చేయడానికి వార్షికోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. సమాజానికి బడికి సత్సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. పాఠశాలలో జరిగే కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కలుగుతుందని అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వార్షికోత్సవాలు దోహదపడతాయని అన్నారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవాలు నిర్వహించడం హర్షనీయమని అన్నారు. అనంతరం ముఖ్యఅతిథులను, పాఠశాల పూర్వ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, ప్రధానోపాధ్యాయురాలు వీణ, ఉపాధ్యాయులు ఎలుగల



సుభాషిని, జయలక్ష్మి, మంజుల, హారతి, బాలకృష్ణ, మండల నోడల్ ఆఫీసర్ మాలతి, పూర్వ ఉపాధ్యాయులు శోభారాణి, అజీమా, వెంకటేశం, నాగరాజు, శ్రీశైలం, నాగిరెడ్డి, పరమేశం, దేవేంద్ర, వీణ, స్వరూప, ఎస్ఎంసీ చైర్మన్ పోచమల్లు, డిసిసి ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ దేశపాండే లక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామస్తులు రాళ్ల బండి సుగ్రీవ చారి, జాగిలాపురం సతీష్, బాలకృష్ణ, బాల గురువు, శ్రీనివాస్, బాలయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబాలు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబాలు అని జేత్యాతండా తాజా మాజీ సర్పంచ్ పాశం నర్సింహ్మారెడ్డి అన్నారు. ఈనెల 26న వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం సమీపంలో గంగమ్మదేవిజాతర సందర్భంగా మిర్యాలగూడ మండలం పచ్చారిగడ్డకు చెందిన యాదవ సంఘం నాయకులకు నర్సింహ్మారెడ్డి రూ.10వేల విలువ గల బేరిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిర్ర మల్లేష్‌యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు చిర్ర వెంకన్న, ప్రధానకార్యదర్శి నల్లమెట్ల సతీష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు రామచంద్రయ్య, చిర్ర రామ్మూర్తి, చిర్ర నగేష్, కూరాకుల సోమయ్య, లింగయ్య, మట్టపల్లి బలరాములు, తిక్కనపోయిన మల్లయ్య, పిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పాఠశాల ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి

రాజాపేట,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు గత 20 సంవత్సరాలుగా విద్యాబోధన చేస్తూ అన్ని అర్హతలు కలిగి కాంట్రాక్ట్ పద్ధతిలో సేవలందిస్తున్న ఐఈఆర్‌పి ఉపాధ్యాయులను ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 1523లలో క్రమబద్ధికరించాలని, న్యాయం జరిగేలా చూడాలని ప్రత్యేక ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిలువెరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఉపాధ్యాయుల సంఘం నాయకురాలు సంధ్యారాణి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం వారు రాజాపేటలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న దివ్యంగా పిల్లల విద్యా బోధన కోసం మంజూరు అయిన 1523 ప్రత్యేక ఉపాధ్యా పోస్టులలో ప్రస్తుతం అదే పాఠశాలలో ఉన్న దివ్యాంగ పిల్లలకు ఐఈఆర్పి ఉపాధ్యాయులు గత 19 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తూ విద్యా బోధన చేయడం జరుగుతుందని వివరించారు. ఈ 1523 ప్రత్యేక ఉపాధ్యా పోస్టుల నుండి ఐఈఆర్‌పి ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేయకుండా నోటిఫికేషన్ వేస్తే ప్రస్తుతం పని చేస్తున్న 996 మంది ఐఈఆర్‌పి ఉపాధ్యాయులు ఉద్యోగాలు కోల్పోవాల్సి ఉంటుందని, అన్ని అర్హతలు కలిగి ఉండి గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఐఈఆర్‌పి ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేసి న్యాయం జరిగేలా చూడాలని ప్రత్యేక ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిలువెరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## తొలిసారి జరిగిన యాదాద్రి మేడారం చల్లూరు జాతరకు 50వేల భక్తులు హాజరు

రాజాపేట,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని చల్లూరు రెవెన్యూ పరిధిలో యాదాద్రి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మొదటిసారిగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి తెలిపారు. శనివారం జాతర ముగింపు సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సువ వారుగా 50 వేల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారన్నారు. చల్లూరు గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మొదటిసారిగా నిర్వహించగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వచ్చిన భక్తుల కొరకు ఉచిత ఆటో, మంచినీరు భోజనము, వైద్యము అందించమని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈనెల 20న ఎల్లమ్మ బోనాలతో ప్రారంభమైన ఈ జాతర 24న శనివారం సమ్మక్క సారక్క వన ప్రవేశంతో జాతర వమా ఘట్టం ముగిసిందన్నారు. ఈ జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి జెల్ల పరమేష్ సాయం

రాజాపేట,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:

ఇటీవల రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో మరణించిన బిచ్చల బాలయ్య అనే నిరుపేద కుటుంబానికి చెందిన వారికి శనివారం జెల్ల పరమేష్ యువసేన తరపున యువసేన సభ్యులు రూ.5వేలు విలువచేసే సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, భాస్కర్, ప్రసాద్, గణేష్, కర్ణాకర్, హరికిషన్, నగేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. బాధిక కుటుంబం జెల్ల పరమేష్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

## ఇంటర్ సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు

రాజాపేట,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో ఇంటర్ సీనియర్ విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశం స్థానిక శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో తమకంటూ ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గుర్రం పాండు, నగేష్, కృష్ణ, రవి, శ్రీను, పునరాజ్, మాధురి, కరుణాకర్, అనిల్, ప్రశాంత్, శ్రావణ్, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం



మోతె,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో మాఘ పూర్ణిమ రోజున శనివారం శ్రీలక్ష్మి నరసింహస్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది.వేద మంత్రోచ్ఛరణలమధ్య వేదపండితులు ,ఆలయ అర్చకులు శ్రీమాన్ నర్సింహాచార్యులు కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు.కళ్యాణాన్ని తిలకించేందుకు వివిద గ్రమాలనుండి భక్తులు ఉదయమే దేవాలయం వద్దకు చేరుకున్నారు. గ్రామస్తులు పాడిపంటలతో చల్లగా చూడాలని భక్తులు దేవుడిని వేడుకున్నారు.కళ్యాణం సందర్భంగా గ్రామంలో సందడి నెలకొన్నది.కళ్యాణం అనంతరం స్వామివారిని పల్లకిలో గ్రామంలో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి దామిడి గోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి,కుప్పరాజు సతీష్‌బాబు, మహేందర్‌రెడ్డి, యాట సైదులు, మాకేరబోయిన సైదులు,భక్తులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సమ్మక్క సారలమ్మ జాతర

## ..మహిళా కోలాట విజేతలకు బహుమతుల ప్రధానం



పెన్‌పహాడ్,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గాజుల మల్కాపురంలో గత నాలుగు రోజులుగా నిర్వహిసునతన్న సమ్మక్క సారలమ్మ జాతర శనివారం ముగిసింది.జాతర సందర్భంగా నిర్వహించిన కోలాట పోటీలలో మొత్తం 23 జట్లు పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన 9 జట్లను విజేతలుగా ప్రకటించారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ముక్కపాటి బ్రహ్మం గురూజి ఆధ్వర్యంలో మొదటి బహుమతి సంధ్య కోలాట బృందం సూర్యాపేట,రెండో బహుమతి శ్రీ సాయి కృష్ణ కోలాట బృందం నందిగామ,మూడో బహుమతి శ్రీ ఆంజనేయులు కోలాట భజన బృందం చిన్న గారకుంట,నాలుగవది భారతీయ కోలాట బృందం గరికనేటి తండా, ఐదవది శ్రీరామలింగేశ్వ కోలాట భజన బృందం వెంకన్నగూడెం, ఆరవది సమ్మక్క సారలమ్మభజన బృందం రాజానాయక్ తండా, ఏడవది శ్రీ దుర్గా భవాని భజన బృందం,చేకూరు, ఎనిమిదవ బహుమతి శ్రీ చందులాల్ భజన బృందం పాండ్యనాయక్ తండా, 9వ బహుమతి గరిడేపల్లి కోలాట బృదం చిలుకూరు విజేతలుగా నిలిచినట్లు తెలిపారు.వీరితోపాటు డాన్స్ బేబి డాన్స్ , సంస్కృతి కార్యక్రమాలు ముగిశాయి.నడేఉ హుండీ లెక్కింపు ఉంటుందని ఆలయ కమిటి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాతాల వెంకట్‌రెడ్డి, మాజి సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణ,మామిడి వెంకన్న, బెల్లంకొండ శ్రీరాములు,పోటీల ఆర్గనైజర్‌లు దేవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,సందీప్‌రెడ్డి,వీరారెడ్డి,జానయ్య, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిసత్రం అధ్యక్షునిగా సాముల వెంకటేశ్వరరెడ్డి

మఠంపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినర్సింహస్వామి ఆలయం ఆవరణలో నిర్వహించబడుతున్న రెడ్డి సత్రం జనరల్ బాడీ సమావేశం శనివారం జరిగింది. ఈ స మావేశంలో అధ్యక్షునిగా సాముల వెంకటేశ ్వరరెడ్డి, జనరల్ సెక్రటరీగా చిట్టెంరెడ్డి నాగిరెడ్డి, కోశాధికారిగా వెంకటరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర ్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ స త్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అందరి సహకారంతో సత్రంను అభివృద్ధి పధంలో నడిపిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, కోటిరెడ్డి, త్రిపురం అంజన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటరెడ్డి, శేషరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బెల్టు షాపుల నివారణ కమిటిల ఏర్పాటు

చండూరు,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చొప్పరివారిగూడెం, గుండ్రపల్లి, చామలపల్లి గ్రామాలలో బెల్టు షాపుల నివారణ కమిటిలను ఏర్పాటు చేశారు. చొప్పరివారి గూడెం గ్రామశాఖ అధ్యక్షులు చొప్పరి రాజు,కలకొండ వెంటయ్య, గుండ్రపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూతరాజు ఆంజనేయులు ఆధ్వర్యంలో పదిమంది మహిళలు,పదిమంది పురుషులతో బెల్టు షాపుల నివారణ కమిటిల ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బెల్టు షాపులవల్ల జరిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షుజాఉద్దిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరిమి ఓంకారం,అబ్బనబోయిన లింగయ్య, సాపిడి రాములు, పోలు వెంకట్‌రెడ్డి, ఇరిగి రాజు, రామేశ్వర్‌రావు, మణిపాల్‌రెడ్డి,కాటం శ్రీను,తీగల సుభాష్,జాల వెంకన్న, మహేష్,శ్యామ్‌సుందర్‌రెడ్డి, పద్మారెడ్డి, యాదయ్య,గ్రామాల ప్రజలు, తదితంరులు పాల్గొన్నారు.




# ఘనంగా స్వపరిపాల దినోత్సవం

త్రిపురారం,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా వారు చూపిన చక్కని ప్రతిభ పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మాట్లాడిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందిమళ్ల దామోదర్ స్వపరిపాల దినోత్సవం ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతలు తెలుసుకోవడంతోపాటు,ఉపాధ్యాయు వృత్తిపట్ల తమ గౌరవభావాన్ని పెంపొందించుకునేలా చేసిందనానరు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చన్నారు. అనంతరం విద్య అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్‌రెడ్డి,ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు వెంకట్, నరేష్,అహ్మద్, పరమేష్,సైదయ్య, ఇంద్రారెడ్డి,అనంత లక్ష్మి,శ్వేత, రాజేశ్వరి ,క్రాంతి, కళ్యాణి,రేణుక,తదితరులు ఉన్నారు.

# ప్రతి మొక్కనూ సంరక్షించాలి

## ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఆవాస గ్రామాలలో వన నర్సరీలలో పెంచుతున్న ప్రతి మొక్కనే సంరక్షించి అభివృద్ధి చేయాలని ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని గూడెపుకుంట తండా,జల్మల కుంట తండా, న్యూ బంజారా హిల్స్,దూపహాడ్ గ్రామాలలోని వన నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ ద్వారా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించి అభివృద్ధి చేయాలన్నారు. పెరుగుదల లేని మొక్కల,చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని,అందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సిబ్బందికి సూచించారు.వన నర్సరీలవద్ద అందుబాటులో లేని కార్యదర్శులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నరేష్,పంచాయతీ కార్యదర్శులు విజయ్,భరత్, రమేష్, శ్రవణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

## ఎమ్మెల్యేకు వినతి

చండూరు,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో నకిలి ఎన్ఓసిల ద్వారా కొందరు తప్పుడు దృవీకరణ పత్రాల ద్వారా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అట్టి ప్లాట్లను రద్దు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసినట్లు రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట భిక్షం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సమ్మక్క సారక్క తల్లి దీవెనలు ఉండాలి

## -అమ్మ దీవిస్తే సొంత నిధులతో ఆలేరులో పేద ప్రజల కోసం ఆస్పత్రి నిర్మాణం చేస్తా

ఆలేరు, ప్రభాతవార్త :

ఆలేరు నియోజకవర్గ ప్రజలకు కొలనుపాక సమ్మక్క సారక్క తల్లి దీవెనలు ఉండాలని, సమ్మక్క సారక్క వెంచర్, మేనేజింగ్ డైరెక్టర్ ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు, కుమారి సబితా రెడ్డి, నీలిమ, శేషాద్రిలు అన్నారు. బుధవారం కొలనుపాక గ్రామ సమీపంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర కమిటీ ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ళు వాయిద్యాలతో శివశత్తుల పూనకాలు మధ్య వన దేవతలు సమ్మక్క సారలమ్మలతో గద్దెలపై ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సబితా రెడ్డి మాట్లాడుతూ.. మొదటిరోజు సారలమ్మ గద్దె మీదికి రావడం జరిగిందని, ఇప్పటివరకు 1,90,000 మంది భక్తులు మొక్కులు చెల్లించుకున్నారని,



గురువారం సమ్మక్క గద్దల మీదికి రావడంతో లక్షల మంది భక్తులు ఓడిబియాలతో మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. మూడు రోజులుగా వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో వచ్చే ఐదు సంవత్సరాలలో పేద ప్రజల కోసం దావకాన నిర్మాణం ఏర్పాటు చేస్తానని తెలిపారు. వచ్చే భక్తులకు వనదేవతల ఆశీర్వాదాలు ఉంటాయని తెలిపారు.

# పోయిరావమ్మా...

## -తల్లీ కూతుళ్ళ వనప్రవేశంతో ముగిసిన జాతర
## -జనం నుండి వనంలోకి కోరిన కోరికలు తీర్చే, జగమేలే, దయగల తల్లులు పయనం
## -చిన్న మేడారం, యాదాద్రి మేడారం, లక్ష్మక్కపల్లిలో ముగిసిన ఉత్సవాలు-సహకరించిన పోలీసు, ఇతర శాఖల అధికారులకు నిర్వాహకులకు కృతజ్ఞతలు





రాజాపేట,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:

రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర రాజాపేట మండలంలోని మూడు ప్రదేశాలలో శనివారం సమ్మక్క సారలమ్మ వనప్రవేశంతో ముగిసింది. ఈ సందర్భంగా ఈనెల 20వ తేదీ నుండి నాలుగురోజుల పాటు జరిగిన జాతరకు సుమారు లక్షమంది భక్తజనులు అమ్మవార్ల దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో హాజరై తమ భక్తిని చాటుకున్నారు. రాజాపేట మండలంలోని చిన్న మేడారం, చల్లూరు యాదాద్రి మేడారం, లక్ష్మక్క పెల్లి గ్రామాలలో ఈ జాతరలు జరిగాయి. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మ బోనాలతో ప్రారంభమై, 21వ తేదీన సారలమ్మ గద్దెపైకి ఆగమనం, 22వ తేదీన సమ్మక్క గద్దెపైన కొలువు తీరడం, 23వ తేదీన మొక్కులు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులకు వసతులు ఏర్పాటు చేశారు. చల్లూరు జాతరలో ఉచిత రవాణా, స్థలసదుపాయాలు, వైద్యం, నీటి సరఫరా, ప్రసాదం, మజ్జిగ ఉచితంగా అందజేశారు. మొదటిసారి జాతర ప్రారంభమైనప్పటికీ చల్లూరుకు అధిక సంఖ్యలో భక్తులు రావడం విశేషం. చిన్న మేడారంలో చింతల ఐలమ్మ, యాదాద్రి మేడారం చల్లూరులో ఉచింతల పోచమ్మ భూపాల్ ఉపేందర్ సరిత పూజారులుగా పూజలు చేశారు. సుమారు 150 మందికి పైగా వివిధ హోదాలలో గల పోలీసు, అధికారులు విధులు నిర్వర్తించారు. డిసిపి రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో ఏసీపీ రమేష్, ఎగిరిగుట్ట సీఐ వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో రాజాపేట ఎస్ఐ బందోబస్తు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు మోత్కుపల్లి నర్సింలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, అదనపు కలెక్టర్ రామ్ రెడ్డి, ఆర్డిఓ అమరేందర్ దంపతులు, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస గౌడ్, పడాల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు కాయితీ బాలు రెడ్డి, నమిల మహేందర్ గౌడ్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, చిగుళ్ల లింగం, స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీపీ గోపగాని బాలమ్మని యాదగిరి గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ సర్పంచ్‌లు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, స్థానిక అన్ని పార్టీల పెద్దలు, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ఇతర మండల స్థాయి అధికారుల పాల్గొన్నారు. చల్లూరులో మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి, కమిటి సభ్యులు, సీనియర్ పాత్రికేయులు కంచర్ల రామచంద్రారెడ్డిలు జాతర ఏర్పాట్లు నిర్వహణ కార్యక్రమాలు చేపట్టగా, లక్ష్మక్కపల్లిలో ఒకే కుటుంబంకు చెందినవారు జాతర నిర్వహించగా, 30 సంవత్సరాలుగా చిన్న మేడారంలో జరుగుతుండగా ఈసారి 15వ, జాతర జరగడం విశేషం, 11 మంది ఇన్చార్జిలుగా చింతల అంజయ్య, చింతల సంపతన, చింతల సత్తయ్య, చింతల నరేందర్‌లు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర సజావుగా జరిగేలా వ్యవహరించారన్నారు. ముగింపు రోజు మొక్కులు చెల్లించుకునేందుకు వేలాది మంది భక్తులు జారతలో పాల్గొన్నారు. శనివారం అమ్మవార్ల వనప్రవేశం సాంప్రదాయ రీతిలో నిర్వహించారు

# విద్యార్థులకు జెల్ల పరమేష్ యువసేన సాయం

రాజాపేట,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు నాగరాణి, నాగజ్యోతి, శ్రావణిలు భువనగిరిలో కంప్యూటర్ కోచింగ్ తీసుకుంటున్నందున శనివారం వారికి జెల్ల పరమేష్ యువసేన తరపున అధ్యక్షులు పరమేష్ రూ.15వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, కర్ణాకర్, భాస్కర్, ప్రసాద్, గణేష్, హరికిషన్, నగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెల్ల పరమేష్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు చెప్పారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# బిర్యాని సెంటర్‌లో పేలిన గ్యాస్ సిలిండర్

ఆలేరు,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:

ఆలేరు నగర పురపాలక సంఘం మెయిన్ రోడ్డు ఆవరణంలో పరివార్ బిర్యాని సెంటర్లఓ గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానిక ఫైర్ స్టేషన్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, ఫైర్ సిబ్బందితో చక్కచక్యం మంటలను అదుపులోకి తీసుకోచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ వివరణ తెలుపుతూ డొంకన్నా కిషోర్, చిక్క కృష్ణ వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయని, సుమారు రూ.4లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ కానిస్టేబుల్ ఆలేటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిలువ ఉంచిన పీడీఎఫ్ బియ్యం పట్టివేత

వలిగొండ,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:



ప్రభుత్వం పేదలకు ఆహార భద్రత కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న పీడీఎఫ్ బియ్యం నిల్వ ఉంచగా మండలంలోని నాగారం గ్రామ శివారులోని ధనలక్ష్మి రైస్ మిల్‌పై శుక్రవారం రాత్రి భువనగిరి ఎస్ఓటీ పోలీసులు దాడి నిర్వహించి సుమారు 10 కింటాల బియ్యాన్ని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించగా ఎస్ఐ డి.మహేందర్ లాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్లు, డంపులు సీజ్

వలిగొండ,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:

మండలంలోని గోకారం గ్రామ శివారులోని మూసి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 ట్రాక్టర్లను, నిర్వహించిన 30 ట్రాక్టర్ల ఇసుక డంపులను స్థానిక ఎస్ఐ డి.మహేంద్‌లాల్ తన సిబ్బందితో శుక్రవారం దాడులు నిర్వహించి డంపులను సీజ్ చేసి, ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలించినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, చట్ట వ్యతిరేఖ విధానాలకు పాటు పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# యాదాద్రి మేడారం చల్లూరు సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రత్యేక పూజలు

రాజాపేట,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:

యాదాద్రి మేడారం చల్లూరులో శనివారం సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా నాయకులు కళ్లెం కృష్ణ, ఇతర సిపిఐ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సమ్మక్క సారక్క గద్దల పైన పూజలు నిర్వహించిన అనంతరం మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి వారిని సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.



# సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) పోస్టర్ ఆవిష్కరణ

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఖమ్మంలో మార్చి 3న జరిగే సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలని శనివారం నేరేడుచర్లలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మార్చి 3వ తేదీ సాయంత్రం 5 గం.కు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ కామ్రేడ్ రవన్న సంతోష్‌రానా ప్రాంగణంలో జరగబోయే బహిరంగసభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు సందె సత్తెమ్మ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మరియుఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, నియోజకవర్గ కోశాధికారి వాసా కరుణాకర్, పార్టీ నాయకులు



బైరం నాగమణి, దేవయ్య, రంగయ్య, కోటమ్మ, బుచ్చవ2మ్మ, కావ్య, ఝాన్సీకుమారి, గాలిబి, లావణ్య, సైదులు, మాలాంబి, జానీబేగం తదితరులపాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్రయ్య

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్ల మండలానికి చెందిన యడవెల్లి చంద్రయ్యను వ్యవస్థాపకులు మంద కృష్ణ ఆదేశానుసారంతో సూర్యాపేట జిల్లా ఇంఛార్జ్ తూరికంటి అంజయ్య, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ ఆంజనేయులు నియమించి నియామకపత్రాన్ని అందజేశారు. చంద్రయ్య గత 20సంవత్సరాలుగా ఎంఆర్‌పిఎస్‌కు ఉద్యమస్ఫూర్తితో ఉద్యమ నాయకునిగా మండల, జిల్లా పదవులు చేసి సేవలందించిన చంద్రయ్యను జిల్లా ప్రధాన కార్యదర్శిగా



నియమించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన జిల్లా నాయకత్వానికి ఉద్యమ కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు ఇచ్చిన ఈ పదవికి పూర్తి న్యాయం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా నాయకులు బాలచంద్రు, గోపితదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఈనెల 28నుండి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ప్రశ్నపత్రాలు శనివారం నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిఏసి మెంబర్ లక్ష్మయ్య మండలానికి సంబంధించి ప్యాక్ చేసిన ప్రశ్నపత్రాలను పరిశీలించి పోలీసుల ఆధ్వర్యంలో ప్రశ్నపత్రాలను ట్రంక్‌పెట్టెలలో పోలీస్‌స్టేషన్ లాకర్లలో భద్రపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 28నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్ష



ప్రశ్నపత్రాలను జాగ్రత్తగా భద్రపరిచామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన భద్రతతో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలోఛీఫ్ సూపరిండెంట్ మాధవి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ వీరయ్య, సూర్యాపేట జిల్లా జూనియర్ కాలేజ్ లెక్చరర్, రూట్ ఆఫీసర్ డా.సతీష్, ఉపేందర్, శ్రీను, పోలీసులు పాల్గొన్నారు.

# పినాకిల్‌లో అలరించిన స్వపరిపాలన దినోత్సవ సంబరాలు

## ఒకరోజు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులుగా పినాకిల్ విద్యార్థులు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగాపోషించి ప్రదర్శించిన పాత్రలు అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అక్షరాలు నేర్పడం అంటే పలక బలపమే కాదు బొమ్మలు, నాట్యం ద్వారా బోధన చేశారు. మన పిల్లల పట్ల మన గొప్ప కర్తవ్యం మొదట వారిని ప్రేమించడం, రెండవది వారికి నేర్పించడం, మన పిల్లలకు తమను తాము పరిపాలించుకునే జ్ఞానం మరియు సాధనాలను కలిగి ఉండేలా ..వారికి సమర్థవంతంగా నేర్పించడం అని జిజ్ఞాస కలిగించారు. అలాగే కొందరు విద్యార్థులు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులుగా పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ చైర్మన్ మదార్



మాట్లాడుతూరాజకీయాలు అంటే ప్రతి అంశంపట్ల అవగాహన పెంచుకోవడమే అని, అవి సమాజంలోని సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తాయని, విద్యాసంస్థలు కేవలం విజ్ఞానం అందించే కేంద్రాలు గాదు అని బహిరంగ చర్చ, విమర్శ భావాలపై పోటీ పడే కేంద్రాలుగా ఉండాలన్నారు. అధికారుల పాలనలో సుపరిపాలన ప్రజలకుఅందించడం కోసం, అట్టడుగున ఉన్న ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడ ఓకోసం తగిన తోడ్పాటునందించాలని, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచడానికి, అవినీతిని నిరోధించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

నాగారం,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

టెన్త్ విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యలమకంటి సోమన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని వర్ధమానుకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల తేజ సహకారంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని, విద్యాభివృద్ధి కోసం దాతలు అందించే స్టడీ మెటిరియల్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ యనాల ఇంద్రసేనారెడ్డి, భానుప్రకాశ్, నరేష్, సోమేష్, గంట నవీన్, ఉయ్యాల కర్ణాకర్, గంట మహేందర్, నరేష్, హరీష్, శ్రీకాంత్, గుడ్డేటి సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) పోస్టర్ ఆవిష్కరణ

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఖమ్మంలో మార్చి 3న జరిగే సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలని శనివారం నేరేడుచర్లలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మార్చి 3వ తేదీ సాయంత్రం 5 గం.కు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ కామ్రేడ్ రవన్న సంతోష్‌రానా ప్రాంగణంలో జరగబోయే బహిరంగసభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు సందె సత్తెమ్మ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మరియుఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, నియోజకవర్గ కోశాధికారి వాసా కరుణాకర్, పార్టీ నాయకులు బైరం నాగమణి, దేవయ్య, రంగయ్య, కోటమ్మ, బుచ్చమ్మ, కావ్య, ఝాన్సీకుమారి, గాలిబి, లావణ్య, సైదులు, మాలాంబి, జానీబేగం తదితరులపాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో శనివారం సందర్భంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, సహస్రనామఅర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అ త్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వా సుదేవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మాడ్గులపల్లి,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులుగా వ్యవహరించారు. విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి తమకు కేటాయించిన పాత్రలను చక్కగా నిర్వహించడం గర్వంగ ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్ర అన్నారు. విద్యార్థులు జిల్లా కలెక్టర్‌గా దర్శనం దివ్యశ్రీ, డిఈఓగా దైద అర్చన, ఎంఈఓగా బిందు, హెచ్ఎంగా పిట్టల అనూశ్రీ, తహసిల్దార్‌గా బాలుతో పాటు గంగరాజు, లోకేష్, కార్తీక్, జోసఫ్, హారిక, గోపి, శివ వివిధ హోదాల్లో నిర్వహించినతీరు అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్, రమేషన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుమలనాధస్వామి కల్యాణం

**తిరుమలగిరి సాగర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

తిరుమలగిరి సాగర్ మండలం తూటిపేటతండా గ్రామ పంచాయతీ పరిధిలోని కోనేటిపురం తిరుమలనాధ స్వామి కల్యాణ మహోత్సవం రాయప్రోలు మురళీస్వామిచే శనివారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి అలయ చైర్మన్ బుర్రి రామిరెడ్డి అహ్వానం మేరకు బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ చుట్టూ అందమైన ప్రకృతి నడుమ తిరుమలనాధస్వామి దర్శనం చేసుకోవడం అనేది ఎంతో అనుభూతిని కలిగించిందన్నారు. అనంతరం సాయంత్రం సమయంలో ఎడ్ల పందేల పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, జనార్థన్‌రెడ్డి, షేక్ ముస్తాఫా, వెటర్నరీ డాక్టర్ అంజ్మీర్, సంజీవరెడ్డి, శాగం శ్రవణ్కుమార్‌రెడ్డి, రిక్కల రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్, శ్రీనాథ్, వెంకట్, అంగోతు సురేష్,



దేపావత్ శ్రీనునాయక్, వంగాల భాస్కర్‌రెడ్డి, తేరా అఖిల్‌రెడ్డి, సతీష్, కూన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, సెక్రటరీ రామకృష్ణారెడ్డి, లింగస్వామి, శివానందరెడ్డి, నాగార్జునరెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, కోటేష్, ప్రశాంత్, మల్లిఖార్జునాచారి, రమేష్, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

# తుంగతుర్తికి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న ఇంటర్ ప్రశ్నపత్రాలు

**తుంగతుర్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

ఈనెల 28 నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2024కు సంబంధించిన మొదటి, రెండవ సంవత్సరాల ప్రశ్నపత్రాలు తుంగతుర్తి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు శనివారం పరీక్షల విభాగం రూట్ల ఆఫీసర్లు కె.కుమారస్వామి, నరేష్‌ల ద్వారా ఆయా సెంటర్ల సూపరింటెండెంట్‌లు కె.ప్రభాకర్‌రెడ్డి, నీలారాణి వాటిని తీసుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో స్ట్రాంగ్ రూంలో భద్రపర్చారు. అనంతరం ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్‌లు మాట్లాడుతూ తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ బోర్డు రెండు పరీక్ష కేంద్రాలను కెటాయించడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 392మంది, రెండవ సంవత్సరం మొత్తం విద్యార్థులు 361మంది, ఒకేషనల్ మొదటి



సంవత్సరం 74మంది, రెండవ సంవత్సరం 63మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు.

# విద్యార్థుల శ్రేయస్సు కోసం పీఆర్‌ఆర్ ఫౌండేషన్ కృషి

## ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం పీఆర్‌ఆర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం ద్వారా విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయమని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ స్టడీ మెటీరియల్ పీఆర్‌ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువులు చదివి విద య్‌లో రాణించాలని వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ జగన్‌నాయక్, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి



పల్లా దేవేందర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యానాయక్, ఏరుకొండ రాము, ఆంజనేయులు, రమేష్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సోలిడార్ పాఠశాల విద్యార్థులకు అన్నదానం నిర్వహించిన సిరందాసు రవిలలిత

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జోగ్యతండాలో ఉన్న సోలిడార్ తెలంగాణ స్కూల్ ఫర్‌ది ఇయరింగ్ ఇంపైర్డ్‌లో శనివారం కొండమల్లేపల్లి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త శ్రీకృష్ణ సిల్క్ సెంటర్ అధినేత సిరందాసు రవిలలిత దంపతులు 24వ వివాహ వార్షికోత ్సవ సందర్భంగా సుమారు 100మంది చెవిటి మూగ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. భోజనం ఏర్పాట్లు చేసిన సిరందాసు రవిలలిత దంపతులకు పాఠశాల ఇన్‌చారి జ సురేష్‌కుమార్ సంతోషం వ్యక్తం చేసి వారికి 24వ వారికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చెవిటి మూగ విద్యార్థుల సమక్షంలో శాలువా బోకేలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెవిటి మూగ విద్యార్థులకు భోజనం కల్పించడానికి




అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్, చంద్రయ్య, రమావత్ సైదానాయక్, వెంకటమ్మ, కవిత, రమ య్, విక్టోరియా, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**వేములపల్లి,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

మండలంఓలని ఆమనగల్లు గ్రామానికి చెందిన కోలా యాదయ్య(40) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు, పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పేరాల కృపాకర్ రావు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోలా పాపయ్య పాల్గొన్నారు.






# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**పెద్దవూర, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ హోదాలల్లో తన కార్యక్రమాలను చక్కగా నిర్వహించారు. శనివారం పెద్దవూర న్యూకిడ్స్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎంగా ఆర్.నగేష్, సీఎంగా డీ.అశోక్, కలెక్టర్‌గా అనూష, డీఈవోగా సోనియా, గవర్నర్‌గా శైలజ , ప్రసిడెంట్‌గా వైష్ణవి వివిధ వేషదారణలతో ఆకట్టు కోవడం జరిగింది. ఈ వేడుకల్లో పాఠశాల కరసా ్పండెంట్ రషీద్, ప్రిన్సి పాల్ నవీన్‌సింగ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

**అడ్డగూడూరు,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**



మూసి వాగు నుంచి అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు శనివారం ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆజింపేట గ్రామానికి చెందిన లింగాల కుమారస్వామి శుక్రవారం అర్ధరాత్రి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తన యొక్క ట్రాక్టర్‌తో మూసి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్ఐ వాగు వద్దకు వెళ్లి ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్ లింగాల కుమారస్వామిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలం నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేలు

**మోత్కూర్,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

మోత్కూర్ మండలంలోని బుజలాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడిసి మాజీ డైరెక్టర్ కంచర్లల యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పైల సోమిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ రజిత, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ పోటీలు

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన వరంగల్ జిల్లా విద్యార్థులు

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫిజిక్స్, బయాలజీ టీచర్ల ఫోరం వరంగల్ జిల్లా శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ కృష్ణా కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగింది. శనివారం ఈ పోటీలు రాష్ట్రస్థాయిలో 33జిల్లాలో టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లాలో ఉత్తమ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో పాల్గొన్నారు. పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలో స్మార్ట్‌ఫోన్ల ద్వారా జరిగిన ఈ ప్రతిభా పరీక్షను తెలంగాణ రాష్ట్ర ఫిజిక్స్, బయాలజీ టీచర్స్ ఫోరమ్స్ వారు ఏకకాలంలో అన్ని జిల్లాల్లో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో 8వ తరగతి విభాగంలో ఖానాపూర్ మండలం అశోక్‌నగర్ జడ్పీ పాఠశాల విద్యార్థి బి.గౌతం, 9వ తరగతి విభాగంలో కృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాలకు చెందిన బి.విష్ణువర్ధన్‌సింగ్, సిరిచందన (టీఎస్‌ఆర్‌ఎస్ నెక్కొండ), వంచనగిరి తెజశ్రీ



మోడల్‌స్కూల్ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంప అశోక్‌కుమార్, సైన్స్ ఫోరమ్స్ బాధ్యులు, కందుకూరి సందీప్‌కుమార్, చల్ల కృష్ణారెడ్డి, ఇనుగాల కవిత, గోగుల దయాకర్‌రెడ్డి, వోడపల్లి మమత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్ర విభాగంలో ముఖీద్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

రసాయన శాస్త్ర విభాగంలో "న్యూ క్యాటలైటిక్ సిస్టమ్ ఫర్ సమ్ సెలెక్టివ్ సీ–సి అండర్ సీ–హెటిరో ఆటమ్ బాండ్ పార్మేషన్స్ ఇన్ కెమికల్ సింథసిస్" అనే పరిశోధన అంశంపై ప్రొ.నరసింహాస్వామి ఆధ్వర్యంలో పరిశోధన విద్యార్థిగా యుఎస్‌లోని టెక్సాస్ డల్లాస్, సౌదీలోని కింగ్ సౌద్ యూనివర్శిటీల సహకారంతో పత్రికలు, పెటెంట్ ప్రచురించి సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి చైతన్య డిముడ్ టు బి యూనివర్శిటీ కులపతి డా.సి.హెచ్.వి పురుషోత్తంరెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డిలు మహమ్మద్ ముఖీద్‌కు డాక్టర్ పట్టా అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ ఆచార్య జి.దామోదర్, రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, ఆచార్య కవిత, రీసెర్చ్ డీన్ ఆచార్య క్రిష్టోఫర్, సైన్స్ డీన్ ఆచార్య సుందర్‌రామ్, కంట్రోలర్ జగదీష్ కుమార్, రిలేషన్ ఆఫీసర్ రాంబాబు, రీసెర్చ్ స్కాలర్స్ బంధుమిత్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవలని రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ బి.ఆనంద్‌కుమార్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను అందుకోవాలని పిలుపునిచ్చారు. డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ సెమినార్ హాల్‌లో గణితశాస్త్ర విభాగ సహా ఆచార్యులు డాక్టర్ ఎల్‌పి.రాజ్‌కుమార్ ఆద్వర్యంలో ప్రభుత్వ పథకాలు అవకాశాలు అనే అంశంపైన ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చేటటువంటి వివిధ రకాలైన పథకాల గురించి అవగాహన పెంచుకోవాలని, ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించినటువంటి వివిధ రకాలైన స్కీమ్స్ గురించి వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వివాళమైన ప్రపంచంలో నైపుణ్యాలై ప్రధాన భూమిక వహిస్తాయని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్స్ పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రొ.ఎం.తిరుమలదేవి, డాక్టర్ సోమయ్య, డా.భార్గవిశర్మ, డా.మంద




వీరస్వామి, డాక్టర్ పాలమాకుల కొమురయ్య, మబ్బు సత్యనారాయణ, డా.ఆకులపెల్లి మధు, మట్టడకుఆర్, అంబాల కిరణ్, ప్రశాంత్, కిరణ్, స్రవంతి, శ్యామల, శ్రావణి, మాధవి, సంధ్య, రాకేష్, సునీత, మధు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న కేయూ అకాడమిక్ సెనెట్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

కేయూ 39వ అకాడమిక్ సెనెట్ సమావేశం మార్చి 28వ తేదీ (గురువారం ) ఉదయం 11గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అకాడమిక్ సెనెట్ మెంబర్‌లకు వివిధ క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాల్‌లకు, సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సమావేశంలో 2022–23కు వార్షిక ఖాతాలు, 2023–24సవరించిన వార్షిక అంచనాలు, 2024–25వార్షిక బడ్జెట్ అంచనాలు ఆమోదం, 2023–24స్టాండింగ్ కమిటీ యొక్క వివిధ సమావేశాల మినిట్స్‌ను అకాడమిక్ సెనెట్ సమావేశంలో ఆమోదం, 2022–23వార్షిక నివేదికల ఆమోదం, ఇతర అంశాలు ఎజెండాలో చర్చిస్తారని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# అంతర్జాతీయ సదస్సుకు ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఫిజిక్స్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ జితేందర్, డాక్టర్ ప్రవీణ్‌లు ఈనెల 25నుంచి 28తేదీ వరకు మహారాష్ట్రలోని పూణే ప్రాంతంలో (ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పౌడర్ మీటర్లజి, పెర్కులేట్ మెటిరియల్స్ –2024) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సుకు కళాశాల ఫిజిక్స్ విభాగం ఇద్దరు అధ్యాపకులు పాల్గొంటున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. అంతర్జాతీయ సదస్సులో పాల్గొంటున్న ఇద్దరు అధ్యాపకులను కళాశాల అధ్యాపకులు, తదితరులు అభినందించారు.



# మిషన్ భగీరథ కార్మికులు అధైర్య పడొద్దు

## నల్గొండ సంఘటన బాధాకరం

## టిఆర్‌ఎస్‌కెవి యూనియన్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:*

మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులు ఎవరూ అధైర్య పడొద్దని నల్గొండ జిల్లాలో నవీన్ అనే కార్మికుడు నాలుగు నెలలుగా జీతాలు రాక తీవ్ర మనోవేధనకు గురై ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని టిఆర్‌ఎస్‌కెవి యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు కాళ్ల రామకృష్ణ అన్నారు. శనివారం మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద జరిగిన కార్యక్రమంలో నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని తోటి కార్మికులు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కార్మికులు ఎవరూ అధైర్య పడవద్దని, సంఘటితంగా పోరాడి లక్ష్యాన్నిసాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, లక్ష్మణ్, కమల్, శివ కళ్యాణ్, సంతోష్, రాకేష్,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లుల సన్నిధిలో సేవలందిస్తున్న డైరెక్టర్లు

*ములుగు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :*



మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్లు సేవలందిస్తున్నారు. మేడారం జాతర సందర్భంగా మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ట్రస్టుబోర్డు చైర్మన్‌గా అర్రెం లచ్చు పటేల్ ను నియమించగా డైరెక్టర్లుగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన మిల్కురి ఐలయ్య, శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరో 11 మందిని నియమించారు. జాతర ప్రారంభం నుండి ట్రస్టుబోర్డు డైరెక్టర్లు తల్లుల సన్నిధిలో భక్తులకు సేవలందిస్తున్నారు.

# మేడారంలో విధులు నిర్వహించిన టిఎన్జీవోస్ ఉద్యోగులు

*ములుగు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :*



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయినా మేడారం శ్రీ సమ్మక్క సారక్క జాతరలో ములుగు జిల్లా ఉద్యోగులు వేలాది మంది విధులు నిర్వహించారు. గత పదిహేను రోజుల నుండి మేడారంలో ఉంటూ భక్తులకు సేవలందించారు. గిరిజన కుంభమేళాగా పేరు గాంచిన మేడారం జాతర విజయవంతంగా జరిగేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశంతో జాతరలో విధులు నిర్వర్తించి తల్లుల సేవలో తరించారు.

# విష్ణు కుటుంబానికి బిఆర్‌ఎస్ అండగా ఉంటుంది

*ములుగు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :*



ములుగు మండలం కాశిందేవి పేట గ్రామంలో చంద్రగిరి విష్ణు అనారోగ్యంతో చనిపోవడం జరి గింది. అతని కుటుంబానికి బి ఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భూక్యా దేవ్‌సింగ్ ఆధ్వర్యంలో ఎంపీటీసీతో కలిసి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడి కుటుంబ సభ్యులకు బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ కార్యకర్తలు ఎనిడ్ల తిరుపతి, సుదర్శన్, చంద్రమౌళి, రాజయ్య, మురళి, స్వామి, కిషన్, గౌతం, సీనియర్ కార్యకర్తలు మాజీ ఉపసర్పంచ్ దేవేందర్, భాస్కర్, నరసయ్య, రఘునాథ్ రావు, అంకుస్, స్వామిరావు, సాంబశివరావు, పోరిక నర్సియా, నరేశ్, సదానందం, రవి, రాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

రాష్ట్ర సంపదంతా ప్రజలకే అంకితం.. నక్కగూడెం గ్రామంలో రాగ్యానాయక్ లిఫ్ట ఇరిగేషన్ పథకం పునరుద్దరణ స్కీంకు 37.70 కోట్లు మంజూరు

ఈస్కీం కింద 3200 ఎకరాలకు సాగునీరందేలా చర్యలు

దొండపాడులో ఇన్నోవేరా ఫ్యాక్టరీకి శంకుస్థాపన

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరు సంతోషంగా ఉండాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

గ్యాస్, విద్యుత్ పథకాలకు ఈనెల 27న స్వీకారం

నియంత పాలన పోయింది.... ప్రజా పాలన వచ్చింది





**చింతలపాలెం, పిబ్రవరి 24 ప్రభాతవార్త**

రాజకీయాలకతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మండల పరిధిలోని నక్కగూడెం గ్రామపరిధిలో కృష్ణానది పరివాహక ప్రాంతంలో నిర్మించిన రాగ్యానాయక్ ఎత్తిపోతల పథకం పునరుద్దరణ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈసమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతు రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఎటు చూసిన రాళ్లు రప్పలతో కూడిన ఏడారిలా మారుమూల ప్రాంతంలా ఆంధ్ర సరిహద్దుల్లో ఈప్రాంతం ఉందన్నారు. పక్కనే కృష్ణా నది ఉన్నప్పటికి గత కొన్ని సంవత్సరాల క్రితం రైతులు పంటలు సాగుచేసుకునేందుకు నీరు అందేది కాదని తెలిసింది. ఇలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఎత్తిపోతల పథకాలను అమలు చేయిస్తు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయటానికి దశాబ్దాలుగా కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి ఈప్రాంతానికి మంత్రిగా ఉండటం ప్రజల అదృష్టమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పథకంలో కమీషన్లకు కక్కుర్తిపడి రైతులను ప్రజలను మోసం చేస్తు రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడు సంవత్సరాలకే నెర్రలు బారిందని సభా ముఖంగా మాట్లాడారు. గత పదేండ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఇందిరమ్మ పాలనలో రాష్ట్రంలో మరుగున పడిన ఎత్తిపోతల పథకాలను పునరుద్దరించి రైతులకు సాగునీరందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు, పదిలక్షల వైద్య సౌకర్యంలాంటి రెండు పథకాలను అమలుచేశామని ఈనెల 27న చేవెళ్లలో ప్రియాంకగాంధీ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సమక్షంలో రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, 5వందల రూపాయలకే గ్యాస్ పథకాలను అమలుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. అదేవిధంగా మహిళలకు వడ్డీలేని రుణాలను పోడు భూములు సాగుచేసుకునేవారికి పట్టాలను అందచేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అందచేస్తామన్నారు. అంగన్వాడీ టీచర్లకు, ఆశావర్కర్లకు, స్కావెంజర్లకు ప్రతినెల వేతనాలను అందచేస్తామన్నారు. రాష్ట్ర సంపదంతా ప్రజలకు అందేలా చేసి ప్రజలను సంతోషంగా ఉంచాలన్నదే ప్రజాపాలన లక్ష్యమన్నారు.

### కృష్ణానది జలాలపై బిఆర్ఎస్ నిర్లక్ష్యం : మంత్రి ఉత్తమ్

కృష్ణానదిపై బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించి ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు తీవ్రంగా అన్యాయం చేసిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతనే ఈప్రాంతం అభివృద్ధి జరిగిందని ఉత్తమ్ సభలో గుర్తుచేశారు. నక్కగూడెం ఎత్తిపోతల స్కీం కింద 3200 ఎకరాలకు సాగునీరందించి ఈప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో 2012 సంవత్సరంలో ఈపథకాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. పులిచింతల బ్యాక్ వాటర్ కింద సుమారు 1.2 కిలోమీటర్ల పొడవునా పైపులైన్ మునిగిపోవటంతో ఈ ఎత్తిపోతల పునరుద్దరణ కోసం 37.70 కోట్లు మంజూరు చేయించి ఈరోజు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేసిన అభివృద్ధి ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి మీ కళ్లముందే ఉందన్నారు. అదేవిధంగా బెట్టతండా, రెడ్లకుంట గ్రామాలకు కూడా లిఫ్టలను మంజూరు చేసినట్లు తెలిపారు. హుజుర్నగర్లో తమ హయాంలో మంజూరయిన పక్కాగృహాలు, ఇండ్లస్థలాలు గత ప్రభుత్వం పాలనలో మరుగున పడిపోయాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అర్హులైన వారికి అందచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్పోరేట్ ఆసుపత్రికి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కోదాడు, హుజుర్నగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి లిఫ్ట ఇరిగేషన్ పథకాలకు సంబంధించిన పూర్తి వివరాలు అందచేయాలని అధికారులను ఆదేశించారు.

### బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది – కోమటిరెడ్డి

బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పదిసంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను, ప్రజల సమస్యలను పట్టించుకోకుండ కుటుంబ పాలన సాగించిందన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో కనుమరుగైపోతుందని తెలిపారు. రాబోయే ఎంపి ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఇంతలా శ్రమించే నాయకుడు మీకు మంత్రిగా ఉండటం అదృష్టమని ఈకార్యక్రమంలో తనని భాగస్వామ్యుని చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దొండపాడు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న ఇన్నోవేరా లైఫ్ సైన్సెస్ ప్రైవేటు కంపినీ శంకు స్థాపన కార్యక్రమంలో ముగ్గురు మంత్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఎన్ఆర్ఐ శ్రీకాంత్ ఐతరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పి రాహుల్హెగ్డే, సూర్యాపేట చీఫ్ ఇంజనీర్ రమేష్బాబు, డిపిఆర్వో.ఆర్డీవో జగదీశ్రెడ్డి, కోదాడు ఎస్ఇ నర్సింహరావు, ఇఇ సత్యనారాయణ, శ్రీనివాస్, హుజుర్నగర్ డిఇ స్వామి, ఏఇ శ్రీనివాస్, తహసిల్దార్ సురేందర్రెడ్డి, రెవిన్యూ, ఇరిగేషన్, పోలీస్ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలో చిరు సినిమా షూటింగ్ సందడి





**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 24:**

యువీ క్రియేషన్స్ సమర్పించిన వశిష్ట దర్శకరత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటించిన విశ్వంభర సినిమా షూటింగ్ శనివారం హాలియాలోని వజ్రతేజ రైస్ ఇండస్ట్రిలో నిర్వహించారు. రైస్ మిల్లో హమాలీలు ధాన్యం దిగుమతి చేసే సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఉదయం 8 గంటలకే సినిమా షూటింగ్ మొదలు కావడంతో మెగాస్టార్ చిరంజీవి షూటింగ్ కార్యక్రమంలో మునిగిపోయారు. సినిమాలో హిరోయిన్ త్రిష నటిస్తున్నారు. వీరితో పాటు ప్రము అర్టిస్టులైన రాజారవీంద్ర, హర్షవర్ధన్, వెన్నెల కిషోర్, జబర్ధస్ట చమ్మక్ చంద్ర, ప్రవీణ్, రోహన్, అకుల్, కుసుం తదితర అర్టిస్టులు రైస్మిల్లో జరిగిన షూటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీ బందోబస్తు, తరలివచ్చిన అభిమానులుః హాలియాలోని వజ్రతేజ రైస్మిల్లో విశ్వంభర షూటింగ్ సన్నివేశాలను తీస్తున్నారని తెలుసుకున్న అభిమానులు ఉదయం నుంచే రైస్మిల్ వద్దకు తరలివచ్చారు. హాలియా సీఐ రాఘవరావు అధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి షూటింగ్కు అంతరాయం కలగకుండా అభిమానులను నిలవరించడంలో శ్రమించారు. ఎస్.ఐ.లు సతీష్రెడ్డి, గోపాల్రావు, వీరశేఖర్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ డీఎస్పీ రామచంద్రరాజు బందోబస్తును పరిశీలించారు.

# లింగ బసవేశ్వర జాతరను గొప్పగా చేసుకుందాం

## ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి

**బీబీనగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అతి గొప్ప జాతరలో ఒకటైన శ్రీ లింగ బసవేశ్వర స్వామి జాతరను ఈ ఏడాది గొప్పగా జరుపుకుందామని ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి నెల నాలుగో తేదీ నుంచి ఆరో తేదీ వరకు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వాహణపై శనివారం సమీక్షా సవావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలతో పాటు ఆలయ అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు దాతలు ప్రజలు సహకరించాలన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని భక్తులతో పాటు ఇతర రాష్ట్రాల నండుచి పెద్ద ఎత్తున భక్తులు ఈ బ్రహ్మోత్సవాలకు హాజరుకానున్నారని, భక్తులకు మంచినీటి వసతి, శానిటేషన్, శాంతి భద్రతలు భక్తులకు మౌళిక వసతులు కల్పించడంలో ఏమాత్రం అలసత్వం వహించొద్దన్నారు. బీబీనగర్ నుంచి పడమటి సోమారం వరకు త్వరలోనే డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ అమరేందర్, అదనపు డిసిపి రవికాంత్, ఎంపిపి యర్కల సుధాకర్గౌడ్, మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ శ్రీనివాస్రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, ఎస్ఐ రమేష్, ఈఓ నరేందర్రెడ్డి, నాయకులు గడ్డం బాల్రెడ్డి, పొటోళ్ల శ్యామ్గౌడ్, సందిగారి బస్వయ్య, సుర్కంటి సత్తిరెడ్డి తదితరులూన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కోర్టు ప్రాంగణంలో రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కోర్టును, కోర్టు ప్రాంగణంలో ఈసేవా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న మౌళిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ టి.వినోద్కుమార్, జస్టిస్ కే.లక్ష్మణ్, జస్టిస్ బి.లక్ష్మణ్, జస్టిస్ పుల్లాకార్తిక్ న్యాయమూర్తులను శాలువాలతో, మెమోంటోలతో సత్కరించారు. అంతకుముందు కోర్టులో పోలీస్ గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జీ జి.రాజగోపాల్, సీనియర్ సివిల్ జడ్జీ పి.శ్రీవాణి, ప్రిన్సిపాల్ జూనియన్ సివిల్ జడ్జీ కే.సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.ప్రశాంతి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుగు గోండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలెబోయిన నర్సయ్య యాదవ్, సీనియర్ న్యాయవాదులు ఉమాపతి, టేకులపల్లి శ్రీనివాసరావు, జె.శశిధర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

